www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
గురువారం 27 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 270 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH

## సొరంగంలో రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి

- నిపుణులు అదేపనిలో ఉన్నారన్న ఉత్తమ్



2 లో..



## నేపాల్ ప్రతినిధుల కోసం పట్టణ పాలనపై అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమం - NIRDPR, హైదరాబాద్ లో 26 ఫిబ్రవరి నుండి 7 మార్చి 2025 వరకు

2 లో..



# రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించాలి

## - సీఎం రేవంత్ రెడ్డి

- ఢిల్లీ లో పీఎం మోదీ ని కలిసిన సీఎం, మంత్రి శ్రీధర్ బాబు
- హైదరాబాద్ మెట్రో ఫేస్-2 కు అనుమతి ఇవ్వాలి
- మెట్రో ఫేస్-2 కింద 24,269 కోట్ల అంచన వ్యయం
- 74.4 కి మీటర్స్-5 కారిడార్లు ఏర్పాటు
- మూసీ పునర్జీవనం కు కేంద్రం సహకరించాలి
- మూసీ ప్రాజెక్టు ప్రక్షాళన లకు 27 ఎస్టీపీ ల నిర్మాణాలు
- గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222,7 కోట్లు
- రక్షణ శాఖ భూములను బదా యింపులను చేయాలి
- రాష్ట్రంలో పెరిగిపోతున్న అవసరాల కోసం 29 మంది ఐపీఎస్ లను కేటాయించాలి



(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 26:
హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి తేవడానికి ఉద్దేశించిన మెట్రో రైల్ ఫేజ్–II కు అనుమతించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బుధ వారం నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలిసి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు.

2 లో..



# మెట్రో విస్తరణకు కిషన్ రెడ్డి మోకాలడ్డు

- తనకు పేరొస్తుందనే అడ్డుపుల్లలు వేస్తున్నారు
- అనుమతులు తీసుకుని వస్తే గండపెండేరం తొడుగుతా
- కాళేశ్వరంతో లింక్ ఉన్న ముగ్గురు అనుమానాస్పద మృతి
- కెటిఆర్ వీటిపై ఎందుకు స్పందించడం లేదు
- ఎస్ఎల్‌బిసి సొరంగం వద్ద సహాయక చర్యలు ముమ్మరం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26( వెలుతురు):
హైదరాబాద్ మెట్రో విస్తరణ అంశం కేంద్ర కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు ఆరోపించారు. బుధవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వివిధ అంశాలపై స్పందించారు. ప్రధానితో భేటీ సందర్భంగా 5 ప్రధాన అంశాలపై విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్ కమ్ రైలు ప్రాజెక్టు, డ్రైపోర్టు, రక్షణరంగ ప్రాజెక్టులకు సహకరించాలని కోరినట్టు తెలిపారు. 'కాళేశ్వరంపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందారు. కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ దుబాయ్‌లో అనుమానాస్పదంగా చనిపోయారు. ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు. ఈ అనుమానాస్పద మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. జ్యుడిషియల్ విచారణ ఎందుకు కోరట్లేదు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై సాంకేతిక నివేదికలు రాకుండా ప్రస్తుతం ఏమీ మాట్లాడను. ఫోన్ ట్యాపింగ్ కేసులో విదేశాల్లో ఉన్న వారిని తీసురావాల్సిన బాధ్యత

2 లో..

## టన్నెల్ ప్రమాదం పై సీఎం కు చిత్త శుద్ధి లేదు

- పాలన గాలికి వదిలేసి ఢిల్లీ టూర్లు అంటూ కేటీఆర్ ఫైర్



( రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 26:
సిగ్గులేదా జీడిగింజ అంటే నల్లగున్నా నాకేటి సిగ్గు అన్నాదట! అన్న చందనంగా ఉంది రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారం అని బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు, టన్నెల్ లో జరిగిన ప్రమాదంపై రేవంత్ రెడ్డి కి ఏ మాత్రం చిత్త శుద్ధి

2 లో..

# వేములవాడలో శివరాత్రి సందడి

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన బండి
- రాజన్న సేవలో ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్





వేములవాడ, ఫిబ్రవరి26 ( వెలుతురు):
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు.

2 లో..

# శైవక్షేత్రాల్లో భక్తుల సందడి

- ప్రధాన ఆలయాలకు పోటెత్తిన జనం
- ప్రత్యేక పూజలు చేసిన కిషన్ రెడ్డి




హైదరాబాద్ , ఫిబ్రవరి26 ( వెలుతురు):
మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలు శివనామస్మరణలతో మార్మోగుతున్నాయి. శివుడిని దర్శించుకునేందుకు తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శివరాత్రి సందర్భంగా పూజలు నిర్వహించారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాళేశ్వరం, వేములవాడ, కీసర తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేములవాడ రాజన్న క్షేత్రం భక్తుల

2 లో..

## ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

- లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో ముందంజ
- డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో మూడో స్థానంలో భారత్
- బయో ఏషియా సదస్సు ముగింపు కార్యక్రమంలో కిషన్ రెడ్డి







హైదరాబాద్,ఫిబ్రవరి26 ( వెలుతురు):
హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 22వ ఎడిషన్ బయో ఆసియా–2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బుధవారం బయో ఏషియా–2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు.

3 లో..

## శ్రీకాళిహస్తికి పోటెత్తిన భక్తులు

- స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం
- హాజరైన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



తిరుపతి,ఫిబ్రవరి26( వెలుతురు):
శ్రీకాళహస్తి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. క్యూలైన్లలో భారీగా

2 లో..

# నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

## ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు




హైదరాబాద్, ఫిబ్రవరి26 ( వెలుతురు):
తెలంగాణలో 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఈ ఎన్నికలు జరుగతనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని.. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు త్రిపాఠి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## సొరంగంలో రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి

**హైదరాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సొరంగమార్గంలో చిక్కుకున్న 8 మందిని కాపాడేందుకు .. రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాద స్థలికి చేరుకునేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు వివరించారు. దేశ సరిహద్దుల్లో టన్నెల్స్ నిర్మించే నిపుణులు, ఎక్కడ టన్నెల్ ప్రమాదం జరిగినా సహాయక చర్యల్లో పాల్గొన్న ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకొచ్చి వారి సాయం తీసుకుంటు న్నామని తెలిపారు. 'సహాయక చర్యలు మరింత వేగవంతం చేస్తున్నాం. గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి దెబ్బతిన్న టీబీఎంను వేరు చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పూడికలోకి వెళ్లాలని నిర్ణయించాం. మట్టి, నీరుతో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగించాలని నిర్ణయించాం. ప్రకృతి విపత్తునును రాజకీయం చేసి లబ్దిపొందాలనుకునే వారి గురించి నేను మాట్లాడదల్చుకోలేదు. దేశ.. విదేశాల్లో ఉన్న టన్నెల్ ఎక్స్‌పర్ట్స్ సూచనలతో ముందుకెళ్తున్నాం. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని కాపాడటమే మా లక్ష్యం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## నేపాల్ ప్రతినిధుల కోసం పట్టణ పాలనపై అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమం - NIRDPR, హైదరాబాద్ లో 26 ఫిబ్రవరి నుండి 7 మార్చి 2025 వరకు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:**

భారత ప్రభుత్వం, విదేశీ వ్య వహారాల మంత్రిత్వ శాఖ స్పాన్సర్ చేసిన ఈ 10 రోజుల శిక్షణ కార్యక్రమం నేపాల్ నుండి ఎంచుకోబడిన పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధుల కోసం 26 ఫిబ్రవరి 2025 నుండి NIRDPR, హైదరాబాద్లో ప్రారంభమైంది. ఈ ప్రతినిధి బృందంలో ముగ్గురు మేయర్లు, ఇద్దరు పట్టణ/ గ్రామీణ పురపాలక సంస్థల అధ్యక్షులు, మరియు 7 మంది సీనియర్ ప్రభుత్వ అధికారులు నేపాల్ లోని వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు . 1950 లో కుదిరిన ఇండియా-నేపాల్ శాంతి మరియు స్నేహ ఒప్పందం రెండు దేశాల ప్రత్యే క సంబంధాలకు పునాది వేస్తూ BBIN (బాంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, నేపాల్) మరియు SAARC (దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం) వంటి బహుపాక్షిక వేదికల ద్వారా ఈ బంధాన్ని మరింత బలపరిచింది. విదేశీ వ్య వహారాల మంత్రిత్వ శాఖ మద్దతుతో NIRDPR నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమం భారత్-నేపాల్ మధ్య వర్ధమాన మైత్రి సంబంధానికి మరో ఉదాహరణగా నిలుస్తోంది.ప్రతినిధులను ఉద్దేశించి, శ్రీ మును మహావర్, IFS, అదనపు కార్యదర్శి, విదేశీ వ్య వహారాల మంత్రిత్వ శాఖ, మహాశివరాత్రి యొక్క పవిత్రతను గుర్తుచేసుకుంటూ, భారతదేశం-నేపాల్ మధ్య ఉన్న ప్రత్యేక భాగస్వామ్యం మరియు వికాస సహకారం అనే అంశాలను ప్రాముఖ్యతతో ప్రస్తావించారు. ఇరు దేశాల బంధాన్ని మరింత బలపడేలా, పరస్పర సహకారం మరియు అభివృద్ధి భాగస్వామ్యాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. మానవ వనరుల అభివృద్ధి కీలకమని, ముఖ్యంగా వ్యవసాయం మరియు తోటల సంరక్షణ తదితర రంగాల్లో శిక్షణ అవసరమని పేర్కొన్నారు. ఈ శిక్షణ రెండు దేశాలకు ప్రయోజనకరంగా ఉంటుందని, పరస్పర అనుభవాలను పంచుకునే అవకాశం కల్పిస్తుందని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. భవిష్య త్తులో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు మరియు పరస్పర పర్యటనల ద్వారా సహకారాన్ని మరింత పెంచేందుకు భారత్ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. డా. అంజన్ కుమార్ భాంజా, అసోసియేట్ ప్రొఫెసర్ & హెడ్, C P R DP & SSD, NIRDPR, శిక్షణ కార్యక్రమ రూపకల్పన మరియు లక్ష్యాలను వివరించారు. NIRD-PR డైరెక్టర్ జనరల్, డా. జి. నరేంద్ర కుమార్, ఐఏఎస్ ప్రోత్సాహంతో అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమాల నిర్వ హణకు కృతజ్ఞతలు తెలియజేశారు. నేపాల్ ప్రతినిధులు, ఈ శిక్షణ ద్వారా పట్టణ పరిపాలన, స్థానిక స్థాయిలో SDG ల సమీకరణ, ప్రపంచీకరణ, వ్య వసాయం, తోటల సంరక్షణ, పారిశుధ్య నిర్వ హణ, పట్టణ వ్యర్థాల నిర్వ హణ, మరియు పర్యా టక అభివృద్ధి వంటి రంగాల్లో ఉత్తమ పద్ధతులను నేర్చుకోవాలనే ఆకాంక్షను వ్య క్తం చేశారు. డా. భాంజా, ఈ అంశాలన్నీ శిక్షణా ప్రణాళికలో భాగంగా ఉన్నాయని, మహారాష్ట్ర, తమిళనాడు, మరియు హైదరాబాద్ ప్రాంతాలకు ఫీల్డ్ విజిట్ కోసం తీసుకెళ్లనున్నట్లు తెలియజేశారు. ఈ ఉత్తమ పద్ధతులను వారి ప్రాంతాల్లో అనుసరించేందుకు అవకాశం కల్పించాలనుకుంటున్న ట్లు ప్రతినిధులు తెలిపారు.ఈ ప్రారంభ సమావేశంలో శ్రీ మనోజ్ కుమార్, రిజిస్ట్రార్ & డైరెక్టర్ ఆఫ్ అడ్మి నిస్ట్రేషన్, NIRDPR సహా ఇతర సీనియర్ అధికారులు, C P R DP & SSD విభాగంలోని ఫ్యాకల్టీ సభ్యు లు మరియు SOEPR కన్స ల్టెంట్లు పాల్గొన్నారు.

## టన్నెల్ ప్రమాదం పై సీఎం కు చిత్త శుద్ధి లేదు

లేదన్నారు,ఎస్ ఎల్ బి సి ప్రమాదం జరిగితే ఒక బాధ్యతగల ముఖ్యమంత్రివి అయితే రెస్క్యూ ఆపరేషన్ మీద దృష్టి పెట్టేవాడివి కానీ ఎన్నికలు, ఢిల్లీ టూర్ల అంటూ తిరిగే నీకు పాలన అంటే ఏంటో తెలుసా? అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు,ఎస్ ఎల్ బి సి ఒక డిజైన్ ఫెయిల్యూర్ అని కేసీఆర్ ఎప్పుడో చెప్పారని గుర్తు చేశారు,ఇన్స్టాగ్రామ్ రీల్స్ కాదు ఆ వీడియో చూడు కొంచం అయినా విషయ పరిజ్ఞానం వస్తుంది! అని కేటీఆర్ అన్నారు,అయినా పనులు ఆగిపోవడం వల్ల బేరింగులు పనిచెయ్యడం లేదు అని అనడం ఏంటి? అంటూ కేటీఆర్ మండిపడ్డారు,అసలు పనులు మొదలు పెట్టడానికి ముందు టెక్నికల్ అసెస్మెంట్, జీఎస్ఐ సర్వే ఏమన్నా చేశారా? అని ప్రశ్నించారు, గుడ్డిగా కమిషన్ల కోసం కక్కుర్తి పడ్డారా? అని ఆయన ప్రశ్నించారు , సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి అని మేము డిమాండ్ చేస్తే దాని గురించి మాట్లాడడం మానేసి ఈ పనికిమాలిన లీకులు, అక్కరకు రాని చిట్ చాట్లు దేనికి? అని కేటీఆర్ అన్నారు,

## వేములవాడలో శివరాత్రి సందడి



స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటు న్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తు న్నాను. ఇదే స్పూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు. వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇవో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

హైదరాబాద్ నగరంలో ఫేజ్-II కింద రూ.24,269 కోట్ల అంచనావ్యయంతో 76.4 కి.మీ పొడవైన 5 కారిడార్లను ప్రతిపాదించామని వివరించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ ని వారి నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీ ని కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రధానమంత్రి కి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టివిటీ) సులభమవుతుందని, రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని కోరారు. తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని సమాంతరంగా రైలు మార్గం మంజూరు కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనుసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్ల ఆర్థిక సహాయం అందచాలని కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని, సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు.సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనుమతించాలని కోరారు.

# మెట్రో విస్తరణకు కిషన్ రెడ్డి మోకాలడ్డు

(మొదటి పేజీ తరువాయి..)

ఎవరిది? త్వరలో డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోంది. రాష్ట్ర విజ్ఞప్తులు ఐదింటికి కేంద్ర కేబినెట్ ఆమోదం అవసరం. కేబినెట్ ఆమోదం తేవాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డి, సంజయ్‌లదే. మెట్రో విస్తరణ కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. కేంద్రానికి విజ్ఞప్తి చేసిన ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్‌రెడ్డికి గండపెండేరం తొడుగుతానని అన్నారు. పదేళ్లుగా ఎస్ఎల్‌బీసీ పనులు జరగలేదు. కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కేసీఆర్ ఎస్ఎల్‌బీసీ పనులు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పనులు మళ్లీ మొదలయ్యాయి. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు యత్నిస్తున్నాం. ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ వద్ద 11 సంస్థలు పనిచేస్తున్నాయి. సొరంగం వద్ద జరిగింది ప్రమాదం. కాళేశ్వరంలో జరిగింది డిజైన్, నిర్మాణ లోపంతో జరిగిన దుర్ఘటన. హైదరాబాద్‌కు మెట్రో రావడానికి ప్రధాన కారకుడు జైపాల్‌రెడ్డి. కేసీఆర్ వచ్చాక మెట్రో కోసం చేసిందేమీ లేదు. మెట్రో విస్తరణపై కేసీఆర్ పదేళ్లు తాత్సారం చేశారని మండిపడ్డారు. ప్రతి నెలా ఒకటో తేదీకి రూ.22,500 కోట్లు అవసరం. ప్రస్తుతం ఆదాయం రూ.18,500 కోట్లు మాత్రమే ఉంది. జీతాలకు రూ.6,500 కోట్లు, వడ్డీలకు రూ.6,800 కోట్లు చెల్లిస్తున్నాం. ఆదాయం రూ.22వేల కోట్లకు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం వివరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ సెలగంశెట్టి మృతిపై అనుమానాలున్నాయని, దుబాయ్ లో ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరో తేలాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మృతిపై కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేదార్ మరణంతో లింకు ఉన్న డ్రగ్స్ కేసును బయటికి తీసి విచారణ చేస్తామని సీఎం చెప్పారు. త్వరలోనే కేదార్ మృతదేహం ఇండియాకు రానుందని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల మూడు అనుమానస్పద మరణాలు సంభవించాయని చెప్పారు. డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్న కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న అడ్వొకేట్ సంజీవ రెడ్డి, కేసు వేసిన రాజలింగమూర్తి మృతి చెందారని, వాటిపై కేటీఆర్ న్యాయవిచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ బీజేపీ గెలుపుకోసం పనిచేస్తోందని అన్నారు. సీబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఆరెస్ ను విలీనం చేసుకోవాలని ఆలోచనలో బీజేపీ ఉందని సీఎం చెప్పారు. ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని, ఎందుకు చర్యలు తీసుకోలేదని సీఎం ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు మానిటరింగ్ చేస్తోందని, విదేశాల్లో ఉన్న వారిని తీసుకు రావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సీఎం అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న వారు కూడా అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా.? అని అన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల పై కమిషన్ విచారణ సాగుతోందని చెప్పారు. రాత్రిరాత్రికి తాము ఎవరినీ అరెస్ట్ చేయబోమని, అది తమ విధానం కాదని సీఎం చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ కమీషన్లు రావనే ఎస్ఎల్బీసీ పనులను పక్కన పెట్టారని సీఎం అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎస్ఎల్బీసీని 100శాతం పూర్తిచేసి తీరుతామని చెప్పారు. పెరిగిన అంచనాలతో కలిపి 5000 కోట్ల లోపే ఎస్ఎల్బీసీ పూర్తవుతుందని, దీని ద్వారా మూడున్నర లక్షల ఎకరాలకు నీరందుతుందని చెప్పారు. తాను ప్రధాన మంత్రికి ఐదు విజ్ఞప్తులు చేసి, వినతిపత్రాలు అందించానని, వాటికి నిధులు తీసుకొస్తే బహిరంగ సభ ఏర్పాటు చేసి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సన్మానం చేస్తానని సీఎం చెప్పారు. ఆ క్రెడిట్ కూడా వాళ్లే తీసుకోవచ్చిన చెప్పారు. తన పాలన అద్భుతంగా ఉందని, ఎవరి ఫోన్లు వారే వింటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

వాళ్లు స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతున్నారని చెప్పారు. తన కేబినెట్ లో అనుభవజ్ఞులైన మంత్రులు ఉన్నారని, వారి శాఖలను వారే సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. కేంద్రానికి ఎంత మొత్తంలో పన్నులు కదుతున్నామో రాష్ట్రాలకు అంతే వాటా రావాలని అన్నారు. ఉప ఎన్నికలు వస్తాయని కేటీఆర్ చెబుతున్నారని, ఎలా వస్తాయో తనకు అర్థం కావడం లేదని సీఎం అన్నారు. 2014 నుంచి 2014 వరకు( బీఆర్ఎస్ ప్రభుత్వం) ఉన్న శాసన వ్యవస్థే ఇప్పుడు కూడా ఉందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్ట్ నర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. మెట్రో విస్తరణ జరిగితే తనకు పేరొస్తుందని అనుకుంటున్నారని చెప్పారు. అందుకే కేసీఆర్ హయాంలో జరగలేదు కాబట్టి ఇప్పుడు కూడా జరగొద్దని భావిస్తున్నారని అన్నారు. అందుకే కేంద్ర కేబినెట్ లో మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని చెప్పారు.

# శైవక్షేత్రాల్లో భక్తుల సందడి

శివనామస్మరణతో మార్మోగిపోతోంది. భక్తులు స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి.. దర్శనానికి క్యూ లైన్లో బారులు తీరారు. స్వామివారి దర్శనానికి ఆరు గంటల సమయం పడుతోంది. ఆలయ అర్చకులు ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి అద్దాల మండపంలో అనువంశిక అర్చకులచే మహాలింగార్చన కార్యక్రమం ఉంటుంది. రాత్రి లింగోద్భవ సమయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం జరగనుంది. కాళేశ్వరం క్షేత్రంలో మహాశివరాత్రి శోభ కనిపిస్తోంది. తెలంగాణతో పాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలనుండి భక్తులు కాళేశ్వరంకు తరలివస్తున్నారు. త్రివేణి సంగమ గోదావరి నదిలో భక్తుల పుణ్యస్నానాలు ఆచరించి.. గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి మారేడు దళాలు సమర్పించి.. అభిషేకాలు, విశేష పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం 4.35కు వైభవంగా శ్రీ శుభానంద ముక్తీశ్వర స్వామి కల్యాణోత్సవం జరగనుంది. రాత్రి 12కు లింగోద్భవ పూజ జరగనుంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. మహా శివరాత్రి పర్వదినం కావడంతో శ్రీశైలంకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు నంది వాహనసేవ, ఆలయ ఉత్సవం ఉంటుంది. రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీస్వామివారికి పాగలంకరణ.. రాత్రి 12 గంటలకు పార్వతి పరమేశ్వరుల మహాశివరాత్రి బ్రహ్మోత్సవ కళ్యాణం జరగనుంది. మహానంది క్షేత్రంలో నేడు రాత్రి 10 గంటలకు లింగోద్భవ సమయంలో మహా రుద్రాభిషేకం, స్వామివారి కళ్యాణోత్సవం జరగనుంది.



## శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్తులు

భక్తులు బార్లు తీరారు. .బుధవారం తెల్లవారుజాము ఒంటిగంట నుంచే ఆలయ అధికారులు భక్తులకు దర్శనాన్ని కల్పిస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో అన్ని రకాల ఆర్జిత సేవలను అధికారులు రద్దు చేశారు. మహా లఘు దర్శనానికి మాత్రమే పరిమితం చేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీకాళహస్తి ఆలయానికి చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తొలుత దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో బాపిరెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్థానిక శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి.. స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. స్వామివారి దర్శనార్థం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. భక్తుల మనోభావాలను కాపాడటానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రాత్రి ఒంటిగంటకు మహా లింగోద్భవం జరుగుతుంది. సామాన్య దర్శనంతో పాటు రూ. 200, 500 రూపాయల ప్రత్యేక దర్శనాలను అధికారులు ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం కోసం రెండు గంటల సమయం పడుతోంది. మహాశివరాత్రి నేపథ్యంలో 13 రోజులపాటు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల కారణంగా శ్రీకాళహస్తి విద్యుత్ కాంతుల తో దేదీప్యమానంగా విరాజిల్లుతోంది. శ్రీకాళహస్తి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కడా విమర్శలకు తావు లేకుండా శ్రీకాళహస్తి ఆలయంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. భగవంతుని దృష్టిలో అందరూ సమానులేనని, సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకొని కొత్త మార్పులు చేశామన్నారు. గతంలో మాదిరి రాజకీయ స్వార్థంతో కాకుండా భక్తులందరికీ ఒకే రకమైన దర్శన భాగ్యం కల్పిస్తున్నా మన్నారు. ఇకపై ప్రతి ఏటా ఇలాంటి పద్ధతినే శ్రీకాళహస్తి ఆలయంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గతంలో వైసీపీ ఎమ్మెల్యే లాగా ఆలయంలో తిష్ట వేసుకొని అయిన వారికి దగ్గరుండి దర్శనాన్ని కల్పించే పద్ధతికి తాను స్వస్తి పలకడమే మార్పుకు కారణమని చెప్పారు. ఈ ఏడాది ఆలయంలో కొనసాగుతున్న మహాశివరాత్రి దర్శనాలపై భక్తులందరూ చాలా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. శివనామస్మరణతో మారుమోగిపోతోంది. భక్తులు బుధవారం తెల్లవారుజాము నుంచే బారులు తీరారు.

# నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..)

నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా.. 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు.విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడూతూ.. దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. డిస్టిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని అన్నారు.వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని.. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలించేటప్పుడు జిపిఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని.. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్టాం÷-రగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు. స్టాం÷-రగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని అన్నారు ఎస్పీ శరత్ చంద్ర పవార్.

# 1,2 తేదీల్లో అనంత శ్రీగంగమ్మ జాతర

- **ఏర్పాట్లై అధికారులతో మంత్రి సమీక్ష**

**మదనపల్లె,ఫిబ్రవరి26( వెలుతురు):**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలంలో అనంతపురం గంగమ్మ తల్లిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా.. మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. కాగా.. మార్చి 1, 2 తేదీలలో అనంతపురం శ్రీ గంగమ్మ జాతర జరగనుంది. జాతర సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు, మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత జిల్లా స్థాయి అధికారులను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. గంగమ్మ జాతర నిర్వహణ పై ఎస్టీవీ, భక్తి టీవీతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడారు. మార్చి 1, 2 తేదీలలో జరిగే అనంతపురం గంగమ్మ జాతరను కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. భక్తులను దృష్టిలో ఉంచుకొని అందరికీ అమ్మవారి దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి ప్రసాదాలను అందజేస్తామని చెప్పారు. జాతరలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య చర్యలు చేపడతాం.. గంగమ్మ జాతర విజయవంతం కోసం అధికారులు సహకరించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు.

# రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 26:**



బుధ వారం మహా శివరాత్రి సందర్భంగా హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి లో స్వయం భూ రాజ రాజేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా మంత్రి పొన్నం భక్తులకు అందుతున్న సౌకర్యాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వర త్వరగా క్యు లైన్ లలో ఉన్న భక్తులను దర్శనానికి పంపించాలని అధికారులకు సూచన చేశారు,భక్తులతో ముచ్చటించిన మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ లో హెల్త్ చెకప్ చెపించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పొట్లపల్లి స్వయం భూ రాజరాజేశ్వర స్వామి హుస్నాబాద్ ప్రాంత వాళ్ళే కాదు ఇతర జిల్లాల వాళ్ళు కూడా కొంగు బంగారం.పెద్ద ఎత్తున ప్రతి సోమవారం స్వామి వారిని దర్శించుకుంటారు,బుధ వారం మహా శివరాత్రి ఉదయం నుండే అభిషేకాలు జాగరణ లతో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు.మహా శివరాత్రి సందర్భంగా అధికారులు ముందే సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసుకొని అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది ,భవిష్యత్ లో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి ప్రభాకర్ తెలిపారు, 20 సంవత్సరాలుగా పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రతి శివరాత్రి కి దర్శించుకుంటున్న ఈసారి ఆరెపల్లి నుండి పందిల్ల వరకు వయ పొట్లపల్లి మీదుగా డబుల్ రోడ్డు వేయడం జరిగింది భక్తులకు శాశ్వత డ్రింకింగ్ వాటర్ అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు,ఈ ప్రాంతం అంత ప్రాజెక్టు లు పూర్తి అయినా మంచి పంటలతో సుభిక్షంగా ఉండలని అందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండలని ఆ రాజ రాజేశ్వర స్వామిని వేడుకుంటున్నా అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# ఉద్దేశపూర్వకంగానే ఎపి అధికారుల డుమ్మా

**హైదరాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**

కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్‌లోని జలసౌధలో కేఆర్ఎంబీ సమావేశం జరిగింది. భేటీలో తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ పాల్గొన్నారు. ఈ సమావేశానికి కూడా ఏపీ నుంచి అధికారులు హాజరుకాకపోవడంతో గురువారం మరోమారు సమావేశం కావాలని నిర్ణయించారు. ఏపీ అధికారులు హాజరుకాకపోవడంపై రాహుల్ బొజ్జా అసంతృప్తి వ్యక్తం చేశారు. బోర్డు సమావేశం ఏర్పాట్లు చేస్తే.. ఉద్దేశపూర్వకంగానే ఏపీ అధికారులు రాలేదని పేర్కొన్నారు. తన వాదనలు రికార్డు చేసి కేంద్రానికి పంపాలని కోరారు. శ్రీశైలం, సాగర్ నుంచి మే వరకు తమకు 55 టీఎంసీల నీరు కావాలని ఇప్పటికే ఏపీ సర్కారు ప్రతిపాదించింది. శ్రీశైలం, సాగర్ నుంచి మే వరకు తమకు 63 టీఎంసీల నీరు కావాలని తెలంగాణ కోరింది.

# జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన

- దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**

నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపాదికన నియోజకవర్గాలను పునర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలకు శాపంగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తం చేసిన ఆందోళనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ తెలిపారు. దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణను ఒక యజ్ఞంలా భావించి, దాన్ని విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శిక్షించాలని చూస్తోందా అని కేటీఆర్ ప్రశ్నించారు. 'జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషిని పట్టించుకోకుండా, కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరని ఆయన అన్నారు. '1951లో దక్షిణాది రాష్ట్రాల జనాభా వాటా 26.2 శాతం ఉండగా, 2022 నాటికి అది 19.8 శాతానికి పడిపోయింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తర రాష్ట్రాల జనాభా వాటా 39.1 శాతం నుంచి 43.2 శాతానికి పెరిగింది. ఈ పరిస్థితుల్లో జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయిస్తే, ఉత్తరప్రదేశ్ మరియు బిహార్‌లకు కలిపి 222 సీట్లు వస్తాయి, అయితే ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లు మాత్రమే లభిస్తాయి' అని కేటీఆర్ వివరించారు. 'దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, మానవ అభివృద్ధి సూచికలు, జనాభా నియంత్రణ వంటి అన్ని రంగాల్లో ఉత్తర రాష్ట్రాల కంటే గణనీయంగా మెరుగైన పనితీరు కనబరిచాయి. అలాంటి రాష్ట్రాలను శిక్షించి, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించడం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకం' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా కంటే ఆర్థిక సహకారాన్ని ప్రాతిపాదికగా తీసుకోవాలని కేటీఆర్ ప్రతిపాదించారు. 'తెలంగాణ జనాభా దేశ జనాభాలో కేవలం 2.8 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5.2 శాతం కంటే ఎక్కువ సహకారం అందిస్తోంది. ఇదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అపారమైన సహకారం అందిస్తున్నాయి. కాబట్టి నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి' అని కేటీఆర్ సూచించారు.

# ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి..)




ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం తమకుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి ఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ -25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషికారణంగానే ప్రగతి సాధిస్తున్నాం. 2014కు ముందు 'ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 2014 తర్వాత 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా దేశం పరివర్తనం చెందింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది. జీఎస్టీ అమల్లో అన్ని రంగాల పరిశ్రమలు లబ్ది పొందాయి, ÷నాన్షియల్ ఇంక్లూజన్ కారణంగా.. మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి కూడా నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా భారత్‌లో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి. ఇటీవల కేంద్రం ప్రకటించిన బ్జడెట్‌లో వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచడం.. భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలాన్నిస్తుంది. హైదరాబాద్ నగరం 'బల్క్ డ్రగ్ క్యాపిటల్', 'వ్యాక్సిన్ క్యాపిటల్'గా పురోగతి సాధించింది. అలాగే ఐటీ ఎగుమతుల్లో లీడర్‌గా నిలిచింది. 2024లో భాగ్యనగరంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా రూ.1.2 లక్షల కోట్ల ఐటీ సేవలు ఎగుమతులు జరిగాయి. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అంతర్జాతీయంగా పరిశోధనలు, ఏఐ-హెల్త్ కేర్, తయారీ రంగంలో ఎంతో వృద్ధి చెందుతూ 'వసుదైవ కుటుంబకం' భావనకు ప్రతిబింబంగా భారత్ నిలుస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భారత్ ఫార్మా రంగంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోని ఫార్మా ఆదాయంలో 35 శాతం, బల్క్ డ్రగ్స్ లో 40 శాతం ఆదాయం భాగ్యనగరం నుంచే వస్తోంది. 800 ఫార్మా, బయోటెక్, మెడిటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. హైదరాబాద్‌లో ఐఐటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ (నైపర్), సీసీఎంబీ, ఐఎస్‌బీ, నల్సార్, డీఆర్‌డీవో వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి టాలెంటెడ్ యువకులు ఆయా రంగాల్లో సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, ఫార్మాసిటీ, మెడికల్ డివైజెస్ పార్కు వంటివి విదేశీ పెట్టుబడు లను ఆకర్షించి, 2047 నాటికి 500 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఎకానమీ సృష్టి దిశగా అడుగులు వేసే అవకాశాలు హైదరాబాద్‌లో మెండుగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ రంగానికి ఊతమిచ్చేం దుకు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'మెడ్‌టెక్ మిత్ర' వంటి వేదికలు.. ఆవిష్కర్తలకు, స్టార్టప్స్, భాగస్వామ్యపక్షాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు దోహదపడుతున్నాయని చెప్పారు. గ్లోబల్ హెల్త్‌కేర్ రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ఇన్నొవేటర్లు, శాస్త్రవేత్తలు భారత్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలి. మనమంతా కలిసి హెల్త్‌కేర్ రంగాన్ని మరింతగా తీర్చిదిద్దుదామని కిషన్‌రెడ్డి తెలిపారు.

# అన్ని స్కూళ్లలో తెలుగు కంపల్సరీ


**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ( వెలుతురు)**




రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో తెలుగు సబ్జెక్ట్ తప్పనిసరిగా బోధించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్, ఇతర బోర్డు అనుబంధ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతుల విద్యార్థులకు తెలుగు తప్పనిసరిగా సబ్జెక్టుగా అమలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 9వ తరగతి విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరం నుంచి, పదో తరగతి విద్యార్థులకు 2026-27 నుంచి ఈ అమలు చేసేలా చూడాలని విద్యాశాఖకు సూచించింది.కాగా పాఠశాలల్లో తెలుగును తప్పనిసరిగా బోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2018లో తెలంగాణ చట్టాన్ని తీసుకువచ్చింది. అయితే, గత ప్రభుత్వం వివిధ కారణాల వల్ల పాఠశాలల్లో తెలుగు బోధనను పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయింది. రాష్ట్రంలో గతేడాది అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు అమలుకు పూర్తిస్థాయి చర్యలు తీసుకువచ్చింది. తదనుగుణంగా యాజమాన్యంతో సమావేశం నిర్వహించి, రాబోయే విద్యా సంవత్సరం నుంచి CBSE, ICSE వంటి ఇతర బోర్డు స్కూళ్లలో కూడా 9, 10 తరగతులకు తెలుగు సబ్జెక్టును బోధించాలనే నిర్ణయాన్ని తాజా ప్రకటన ద్వారా వెల్లడించింది.అయితే బోర్డు విద్యార్థులకు తెలుగు సబ్జెక్టును సులభంగా బోధించడానికి 'వెన్నెల' అనే 'సరళ తెలుగు' పాఠ్యపుస్తకాన్ని ఉపయోగించాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి మంగళవారం తెలిపారు. 'సరళ తెలుగు' పాఠ్యపుస్తకాన్ని అమలు చేయడం వల్ల తెలుగు మాతృభాషగాలేని విద్యార్థులకు, ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సింగిడి స్థానంలో వెన్నల ఇతర సిలబస్ స్కూళ్లలోనూ 100 శాతం తెలుగు సబ్జెక్ట్ అమలు లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 'సింగిడి' పుస్తకాన్ని తీసుకొచ్చిన విషయం తెల్సిందే. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 9, 10 తరగతుల విద్యార్థులకు 'వెన్నెల' తెలుగు పుస్తకాన్ని బోధించాలని తెలిపింది.ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల విద్యార్థులు తెలుగు సబ్జెక్టును సులభతరంగా అర్థమయ్యేలా 'వెన్నెల' విధానాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల అధికారులకు సూచించారు. దీంతో ఈ విధానాన్ని వచ్చే విద్యా సంవత్సరం 2025-26 నుంచి అమలు చేయాలని ఆ శాఖ నిర్ణయించింది. దీని ఆధారంగా పరీక్షను నిర్వహించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం మెమో ద్వారా పాఠశాల యాజమాన్యాలను ఆదేశించింది.ఇది నాణెనికి ఒకవైపు మాత్రమే. రెండో వైపు చూద్దాం. విద్యార్థుల స్కోర్ కోసం సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ వంటి కొన్ని పాఠశాలలు సంస్కృతం సబ్జెక్ట్ పక్కాగా అమలు చేశాయి. దీనివల్ల విద్యార్థుల మార్కులు పెరుగుతుందని భావించారు. చాలామంది స్టూడెంట్స్ దీన్ని ఫాలో అవుతూ వచ్చారు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆయా విద్యార్థులు సందిగ్ధంలో పడ్డారు. మధ్యలో తెలుగు సబ్జెక్ట్ అంటే కష్టంగా ఉంటుందని అంటున్నారు.మళ్లీ మొదట నుంచి తెలుగు నేర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు కొందరు స్టూడెంట్స్. సంస్కృతం సబ్జెక్ట్ తీసుకున్న విద్యార్థుల సంఖ్య ప్రైవేటు పాఠశాలలో ఎక్కువగా ఉందని అంటున్నారు. చాలా పాఠశాలలను ఐదు నుంచి అమలు చేయడం మొదలుపెట్టారు. నార్మల్‌గా అయితే ఇంటర్‌లో స్కోర్ కోసం సంస్కృతం సబ్జెక్ట్‌ను విద్యార్థులు ఎక్కువగా తీసుకున్న సందర్భాలు కనిపిస్తాయి. దీనివల్ల వందకు వంద స్కోర్ వచ్చిన సందర్భాలు ఉన్నాయి.

# కుంభమేళకు 45 లక్షలు.. అయినా ఫుల్ డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ( వెలుతురు)**



ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ ధార్మిక కార్యక్రమం అయిన కుంభమేళ చివరి దశకు చేరుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మంది.. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. మరికొందరు ఇప్పటికీ ప్రయాణాలు పెట్టుకుంటున్నారు. వారిలో హైదరాబాద్ వంటి సంపన్న నగరాల నుంచి ఉన్నత వర్గం ప్రజలు భారీగానే ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నారు. భారీగా అంటే మామూలు భారీగా కాదు.. ఏకంగా ఒక్కో ట్రిప్ నకు రూ.15 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారంట. ఏంటీ.. ఆశ్చర్యంతో నోరెళ్లబెడుతున్నారా.?. అయితే.. ఇంకో విషయం వీళ్లు ఎన్ని లక్షలు పెట్టినా, ప్రయాగ్ రాజ్ కు వెళ్లేందుకు ప్రైవేట్ జెట్లు, హెలీకాప్టర్లు దొరకడం లేదంటా.. అంటే మధ్యతరగతి జనాని సంక్రాంతికి బస్సులు నిండిపోయినట్లు.. కుంభమేళ పుణ్యమా అని అన్ని ప్రైవేట్ జెట్లు ఫుల్ డిమాండ్ తో నడుస్తున్నాయంట.ఇన్నాళ్లు వివిధ కారణాలతో పవిత్ర సంగమంలో స్నానం ఆచరించలేకపోయిన ధనవంతులు.. ఇక ఇప్పుడు సంగమంలో పవిత్ర స్నానం కోసం డబ్బుల్ని నీళ్లలా ఖర్చు చేసేందుకు సైతం వెనుకాడడం లేదంటా. గత కొన్ని రోజులుగా వరుసపెట్టి వస్తున్న ఆర్డర్ల గురించి ఓ బుకింగ్ ఏజెన్సీ చెప్పింది విషయం. కుంభమేళ చివరికి చేరుకునేంటప్పటికి.. డిమాండ్ పెరుగుతుందని చెబుతున్న ట్రావెల్ అండ్ బుకింగ్ ఏజెన్సీలు.. గత కొన్ని వారాల్లో హైదరాబాద్‌లోని వ్యాపార, రాజకీయ, టెక్ రంగాలకు చెందిన ప్రముఖుల బుకింగ్స్ తో 25-30 ట్రిప్పుల వరకు ప్రయాగ్ రాజ్ వెళ్లొచ్చినట్లు చెబుతున్నారు. ఇక.. ఈ రెండు రోజులు అయితే.. ధరలు మరింత పెరగగా.. అయినా ఆయా వర్గాలు వెనక్కి తగ్గడం లేదని సమాచారం. పవిత్ర సంగమంలో స్నానం చేసేందుకు ఎంత ఖర్చు పెట్టేందుకైనా సిద్ధపడుతున్నారంట. ఈ డిమాండ్ ను ముందే అంచనా వేసిన కొన్ని సంస్థలు.. వివిధ రకాల విమానాల్ని లీజుకు తీసుకున్నాయంట.హైదరాబాద్ నుంచి ప్రయాగ్‌రాజ్ విమానాశ్రయానికి.. ప్రైవేట్ జెట్ లో వెళ్లేందుకు సుమారు 1 గంట 45 నిమిషాలు పడుతుంది. అక్కడి నుంచి సంగమం దగ్గరే కావడంతో.. ఒక్కరోజులోనే త్రివేణి సంగమంలో స్నానం చేసి వచ్చేయొచ్చు. ప్రస్తుతం ఓ ఏజెన్సీ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి 6 సీట్ల టర్బోప్రాప్ విమానం రెంట్ కు తీసుకోవాలి అనుకుంటే.. రూ.15 లక్షలకు పైగానే చెల్లించుకోవాల్సి ఉంటుంది. అదే 8-సీట్ల జెట్ లో ఓ కుటుంబం వెళ్లి రావాలి అనుకుంటే మాత్రం రూ.30 లక్షలు, పన్నులు చెల్లించాల్సిందే అంటున్నారు. అదే.. ఓ రెండు, మూడు కుటుంబాలు కలిసి వెళ్లాలి అంటే మాత్రం.. 13-సీట్ల జెట్ బుక్ చేసుకుంటున్న ఐశ్వర్యవంతులు ఇందు కోసం రూ.45 లక్షలు చెల్లిస్తున్నారు. కుంభమేళ చివరి దశకు చేరుకోవడంతో.. ఈ ధరలు మరింత భారీగా పెరిగే అవకాశాలున్నాయని పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు.ధనవంతుల నుంచి వస్తున్న డిమాండ్‌ను బట్టి చూస్తే%ొ% ధరలు మరో 20% నుంచి 30% వరకు పెరగడంలో పెద్దగా ఆశ్చర్యం లేదంటున్నారు బెంగళూరుకు చెందిన థంబీ ఏవియేషన్ %జజుూ% గోవింద్ నాయర్. ఆయన సంస్థ మహా కుంభ్ కోసం ప్రభుత్వ అధికారులు, ఫార్మా కంపెనీల అధిపతులు, టెక్ రంగ నాయకులు, రాజకీయ ప్రముఖులకు హెలికాప్టర్లను అద్దెకు ఇస్తోంది. ప్రస్తుత రద్దీ నేపథ్యంలో.. వారి సంస్థ ఒక్క రోజులోనే మూడు నుంచి నాలుగు ట్రిప్పులు నిర్వహిస్తోందని చెప్పారు. హైదరాబాద్ నుంచి ప్రయాగ్‌రాజ్ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి ఘాట్ హెలిప్యాడ్ (త్రివేణి సంగమం సమీపంలో) వరకు హెలికాప్టర్‌లో తీసుకెళ్తున్నట్లు తెలిపారు.కుంభమేళ నుంచి విమానాశ్రయానికి తిరుగు ప్రయాణంలో ఒక్కో సీటుకు దాదాపు ?33,000 ఖర్చవుతుందని తెలుపుతున్నారు. అయితే.. విమానాశ్రయం నుంచి ఘాట్ వరకు దూరం సుమారు 12 కిలోమీటర్లు మాత్రమే. అధిక ధరలున్నా, మహా కుంభ్ డిమాండ్ ఉన్నా.. వ్యాపారం మాత్రం భారీ లాభదాయకంగా లేదంటున్నాయి విమానయాన సంస్థలు. పరిమిత హెలిప్యాడ్‌లు, పార్కింగ్ సమస్యలు వంటి అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ప్రయాగ్ రాజ్ విమానాశ్రయానికి విమానాల రద్దీ భారీగా ఉండటంతో.. ఒక రాత్రి ఉండాలంటే హెలికాప్టర్లను వారణాసి, అయోధ్య లేదా లక్నోకి తీసుకెళ్లి పార్కింగ్ చేయాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇది చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని.. అలా లాభాల్లో భారీగా కోత పడుతున్నట్లు చెబుతున్నారు.

# సంపాదకీయం..

## మోడీ ద్వయం ఏమి చేయబోతున్నది ..?

ప్రధాని మోడీ, అమిత్‌షాలు నిశ్శబ్దంగా ఉన్నారంటే ఎవరికో మూడినట్లే. వారు ఏదైనా అలజడి సృష్టించే ముందు ప్రశాంతంగా ఉంటారు. ఎవ్వరికీ అంతుచక్కకుండా ఉంటారు. వారి వ్యూహాలను పసిగట్టడం వారితో ఉన్నా వారికి కూడా తెలియదు. కాంగ్రెస్ ముక్తభారత్ నినాదంతో రాజకీయాలు నెరిపిన మోడీ కొంతవరకు విజయం సాధించారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు పార్లమెంటులో ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు. అయితే ఇదొక్కటే చేయడం వల్ల ప్రజలు హర్షించరు..గుర్తించరని వారు గమనించలేక పోయారు. అందుకే గత ఎన్నికల్లో కాంగ్రెస్ వందసీట్లు గెల్చుకుని ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో అడుగుపెట్టింది. ఆ పార్టీ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. వయనాడ్‌తో పాటు రాయబరేలీలో కూడ రాహుల్ గెలిచి, వయనాడ్‌లో చెల్లెలు ప్రియాంకను మెల్లంగా లోక్‌సభ గడప తొక్కేలా చేశారు. అంతకుముందే తల్లి సోనియా రాజ్యసభలో చేరారు. మొత్తంగా కుటుంబం అంతా పార్లమెంటులో ఉన్నారు. ఇక మిగిలింది రాబర్ట్ వాధ్రా మాత్రమే. ఆయన కూడా కర్నాటక లేదా తెలంగాన నుంచి రాజ్యసభ మెట్లు తొక్కినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. అయితే ఇదంతా కాంగ్రెస్ వైపు కనిపిస్తున్న కోణం. మోడీ కోణం మరోటిగా ఉంది. కేవలం 240 సీట్లకే పరిమితమైన బిజెపి, మొన్నటి ఎన్నికల్లో పూర్తిస్థాయి మెజార్టీ సాధించలేకపోయింది. ఈ క్రమంలో మళ్లీ కమలం ఆపరేషన్ మొదలవుతుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. తమ కాంగ్రెస్ ముక్త భారత్ వ్యూహంలో భాగంగా మెల్లగా అడుగులు వేసే సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ మరో ఐదేళ్ల వరకు అధికారం కోసం వేచిచూడక తప్పదు. ఈలోగా పార్టీలో ఉన్న వృద్ధనేతలకు అంతకాలం వేచిచూసే ఓపిక ఉండదు. రాజకీయాల్లో ఇప్పుడు తమ వయసురీత్యా కూడా రాజకీయాలు నెరపుతున్నారు. తాజాగా శశిథరూర్ మోడీకి దగ్గరవుతున్నారన్న సంకేతాలు...తుఫాన్‌కు ముందు ప్రశాంతత లాంటివనే చెప్పాలి. అయితే తాను పార్టీ వీడడం లేదని శశిథరూర్ స్పష్టం చేసారు. ప్రతి రాజకీయవేత్త పార్టీ మారు క్రమంలో చేసే సాధారణ ప్రకటన ఇది. అయితే ఒక్క శశిథరూర్ కోసం మోడీ ద్వయం ప్రయత్నించదని గుర్తించాలి. ఆయనతోపాటు మరికొందరి కోసం గాలం వేసివుంటారు. కాంగ్రెస్‌ను చీల్చి చెండాడడానికి సమయం కోసం ఎదురు చూస్తున్నారు. రాహుల్ నాయకత్వం పట్ల విశ్వాసం లేని వారు వీరివలలో పడడం ఖాయం. కేరళలో సొంతంగా ప్రజలలోఇమేజ్‌ను ఆసరా చేసుకొని వరుసగా నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికైన మాజీ కేంద్ర మంత్రి శశిథరూర్ ఇప్పుడు పార్టీలో తిరుగులేని నేతగా వెలుగొందుతున్న రాహుల్ గాంధీపై తిరుగుబాటు ధోరణి ప్రదర్శిస్తున్నారు. వరుసగా హర్యానా,మహారాష్ట్ర, ఢిల్లీలలో ఘోర పరాజయాలు మూటగట్టుకున్న తర్వాత 'ఇండియా' కూటమిలోని భాగస్వామ్య పార్టీలు అన్ని దూరం అవుతున్న సమయంలో శశిథరూర్ వ్యవహరిస్తున్న తీరు ఆ పార్టీ శ్రేణులను కలవరం పరుస్తున్న మాట నిజం. 2019లో పార్టీ పరాజయం తర్వాత, 2020లో ఐదుగురు మాజీ ముఖ్యమంత్రులు, పలువురు ఎంపిలు, మాజీ కేంద్ర మంత్రులతో కలిసి 23 మంది పార్టీ అధినేత్రికి రాసిన లేఖలో సైతం తిరుగుబాటు ధోరణి ప్రదర్శించారు. ఈ క్రమంలో గులాం నబీ ఆజాద్, కపిల్ సిబల్ లాంటి వారు తమదారి తాము చూసుకున్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ఇకముందు సంపూర్ణ మెజార్టీతో తిరిగి అధికారంలోకి వస్తుందని నేతలకు నమ్మకం పోయింది. అందుకే శశిథరూర్ తిరుగుబాటును ఆ విధంగా కొట్టిపారివేయ లేము. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అక్టోబర్, 2022లో జరిగిన ఎన్నికల్లో గాంధీ కుటుంబం బలపరిచిన మల్లికార్జున్ ఖర్గేపై పోటీ చేసి మొత్తం 5000 మంది ఓటర్లలో 1500కు పైగా ఓట్లు సంపాదించడం పార్టీలో విస్తృత ప్రతిపాదికలో థరూర్‌కు గల మద్దతును తెలుపుతున్నది. నిజంగా ఆ నాడు థరూర్‌ను పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకొని ఉంటే నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ బలమైన ప్రాతిపదికను ఏర్పరచుకొని ఉండేదని పలువురు భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ను కలిసేందుకు ప్రధాని మోడీ ప్రత్యేకంగా అమెరికాకు వెళ్లిన సందర్భంలో రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు తీవ్రమైన విమర్శలు గుప్పిస్తే, శశిథరూర్ మాత్రం ఫలవంతమైన పర్యటన అని పొగడ్తలతో ముంచెత్తారు. అక్రమ వలసదారులు అమానుష రీతిలో పంపడాన్ని మోడీ ప్రస్తావిస్తే బాగుండెడిది అని చురకలు అంటిస్తూనే టారిఫ్‌ల విషయంలో వెంటనే ట్రంప్ కఠిన నిర్ణయం తీసుకోకుండా చర్చల పేరుతో వాయిదా వేయగలిగారని కొనియాడారు. తమ రాజకీయ ప్రత్యర్థులను థరూర్ పొగడ్తలతో ముంచెత్తడం సహజంగానే కాంగ్రెస్ నేతలకు ఆగ్రహం కలిగించింది. విదేశీ పర్యటనలో ఉన్న థరూర్ తో వెంటనే మాట్లాడాలని స్వయంగా రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. ఫిబ్రవరి 18న రాహుల్‌ను కలిసిన థరూర్ తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో తన పాత్ర ఏమిటో ముందు స్పష్టం చేయమని రాహుల్ గాంధీని నిలదీశారు. పార్లమెంట్ చర్చలలో పార్టీ ప్రతినిధిగా తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, పార్టీలో సైతం తనకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఏ కమిటీలో తనకు అవకాశం ఇవ్వడం లేదని నిలదీశారు. ఈ విషయాలపై ఎటువంటి సమాధానం ఇవ్వలేక రాహుల్ గాంధీ మౌనం వహించినట్లు తెలుస్తున్నది. అంతేకాదు, తాను ఇప్పటికీ పార్టీకి అందుబాటులోనే ఉన్నానని చెబుతూనే తన అవసరం లేదని పార్టీ భావిస్తే తనకూ వేరే మార్గాలు ఉన్నాయని ఆ తర్వాత స్పష్టంగా హెచ్చరించారు. అంటే థరూర్ ధిక్కార ధోరణి మొదలయ్యిందనే చెప్పాలి. ఇక్కడ ఒక్క థరూర్ మాత్రమే మనకు పైకి కనిపిస్తున్నారు. కానీ కాగ్రెస్ పుట్టి ముంచడానికి అనేకులు సిద్దంగా ఉండివుంటారు. కాంగ్రెస్‌కు బీటల వేయడంలో థరూర్ అడుగు వేస్తే మరికొందరు ముందుకు రావచ్చు. మహారాష్ట్ర తరహాలో కాంగ్రెస్ చీలిక అనివార్యం కావచ్చు. మోడీ ద్వయం ప్రశాంతతకు ఇది కారణం కూడా కావచ్చు. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. జమిలి ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి వంటి సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో తమ పీఠాన్ని బలోపేతం చేసుకునే పనిలో మోడీ ద్వయం ఏమైనా చేసే అవకాశం ఉంది.

# కేరళ రాజకీయాలకు చేరువవుతున్న శశిథరూర్

- **సొంతంగా ప్రాంతీయ పార్టీ పెట్టే యోచనలో ఎంపి**
- **తాజా వ్యాఖ్యల వెనక ఇదే పరమార్థం అంటూ ప్రచారం**

తిరువనంతపురం,ఫిబ్రవరి26( **వెలుతురు**):

కేరళ రాజకీయాల్లో కీలక భూమిక పోషించేందుకు కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ రాజకీయంగా పావులు కదుపుతున్నారా అన్న చర్చ మొదలయ్యింది. ఇక్కడ సొంతంగా ఇమేజ్ ఉన్న నేతగా శశిథరూర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని అనుకుంటున్నారు. అదే నిజమైతే ఓ ప్రాంతీయ పార్టీతో థరూర్ ముందుకు రావచ్చని ప్రచారం సాగుతోంది. ఇందుకు బిజెపి తెరవేనక మంత్రాంగం నడపనుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది కేరళ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. పార్టీకి సాంప్రదాయకంగా లభించే ఓట్లు మాత్రమే కాకుండా, కాంగ్రెస్ వ్యతిరేక ఓటర్లను సైతం ఆకర్షించగల సత్తా శశిథరూర్‌కు ఉంది. కేరళలో సొంతంగా ఇమేజ్ గల ఏకైక కాంగ్రెస్ నేత ఆయనే అని చెప్పవచ్చు. నాలుగు దశాబ్దాల కేరళ చరిత్రలో తొలిసారి అధికార పార్టీ గెలుపొందిన ఘనతతో పదేళ్ళపాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న సిపిఎం నేత పి విజయన్‌కు వచ్చే ఏడాది ఎన్నికలు ప్రతికూలంగా ఉండే అవకాశం ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు. ఇప్పటికే పినరయ్ పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. అటువంటి సమయంలో శశిథరూర్ పార్టీపై తిరుగుబాటు చేసి, బయటకు వస్తే అధికారంలోకి వస్తామని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్‌కు గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంది. తనకు వేరే ఆప్షన్లు ఉన్నాయని శశిథరూర్ చెప్పడం వెనక బలమైన కారణాలు ఉన్నాయని చెబుతున్నారు. ఆయనకు ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో, విద్యావంతులలో మంచి ఆదరణ లభించే అవకాశం ఉంది. వామపక్ష కూటమి సైతం ఆయనతో పొత్తుకు సిద్ధం కావచ్చు. ఏదిఏమైనా ఈ విషయంలో శశి థరూర్ ఆలోచనలు, ప్రాధాన్యతలు వెల్లడి కావాల్సి ఉంది.



ఆయన తిరుగుబాటు జరిపితే కేరళలో కాంగ్రెస్ కూటమికి కోలుకోలేని దెబ్బతీసే అవకాశం ఉంది. మరో వంక తొలిసారి గత ఏడాది కేరళలో ఒక లోక్‌సభ స్థానం గెల్చుకున్న బిజెపి ప్రజాదరణ గల నాయకుడి కోసం అన్వేషిస్తున్నది. శశిథరూర్ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలోనే ప్రధాని మోడీకి సన్నిహితులైన కొందరు కలిసి, ఈ విషయమై చర్చలు జరిపారని తెలుస్తున్నది. మరో వంక హోం మంత్రి అమిత్ షా సైతం ఆయనతో సంప్రదింపులతో ఉన్నట్లు చెబుతున్నారు. అదే సమయంలో శశిథరూర్‌ను ఓ ప్రాంతీయ పార్టీ ఏర్పాటు చేయమని కూడా కొందరు ఒత్తిడి చేస్తున్నారు. ప్రస్తుతం 'ఇండియా' కూటమిలో ఉన్న ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ ను నెట్టివేసి ప్రయత్నంలో ఉన్నందున ఆయనను కలుపుకొని అవకాశం ఉంది. శశిథరూర్ ప్రభావం కేవలం కేరళకు మాత్రమే పరిమితం కాకపోవచ్చు. మొత్తం రాహుల్ గాంధీ నాయకత్వాన్ని సవాల్ చేసే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ఇకపోతే తాజా రాజకీయ దుమారంలో శశిథరూర్ స్పందించారు. తాజాగా నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ ప్రశంసించడమే కాక.. కేంద్ర మంత్రి పియూష్ గోయెల్‌తో ఆయన సెల్ఫీ దిగి సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆయన కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలో చేరుతారనే వార్తలు వైరల్ అయ్యాయి. ఈ వార్తలపై శశిథరూర్ స్పష్టత ఇచ్చారు. తాను కాంగ్రెస్ పార్టీని వీడే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. పార్టీకి తన అవసరం ఉన్నంత వరకూ అందులో కొనసాగుతానని, అవసరం లేని సమయంలో తనకు వేరే ప్రత్యామ్నాయాలు ఉన్నాయి, కానీ, వేరే పార్టీలో చేరే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలో తనను కొంతమంది వ్యతిరేకిస్తున్నారని.. కానీ తనకు దేశం, కేరళ భవిష్యత్తు ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. తాను ఎప్పటికి కాంగ్రెస్‌కు విధేయుడినని అన్నారు. తాను ఐక్యరాజ్యసమితిలో దౌత్యవేత్తగా ఉన్నప్పుడు సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీలో పెద్ద పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

# రాజ్యసభ బరిలో కేజ్రీవాల్

- **పంజాబ్ నుంచి నామినేట్ అయ్యే ఛాన్స్**
- **జోరుగా మీడియా కథనాలు...కొట్టి పారేసిన ఆప్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26( వెలుతురు):**

ఢిల్లీలో అధికారం కోల్పోవడంతో ఆప్ అధినేత కేజ్రీవాల్ రాజకీయంగా బలంగా మారేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకు పార్లమెంట్‌ను వేదిక చేసుకునే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం సాగుతోంది. ఢిల్లీలో ఇప్పటికిప్పుడు చేసేదేమీ లేదు. పంజాబ్ సిఎం అవుతారంటూ ఇటీవల కొన్ని కథనాలు వచ్చాయి. అయితే అలాంటి సాహసం చేసి పార్టీ పరువును తీసుకునే ప్రయత్నం చేయకపోవచ్చు. మోడీని ఢీకొనాలంటే పార్లమెంటులో ఉండాలన్న యోచనలో ఉండివుండవచ్చు. ఈ క్రమంలో ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ ఇక పార్లమెంట్‌లో అడుగుపెట్టనున్నారన్న ప్రచారం ఒకటి చక్కర్లుకొడుతోంది. పార్టీలో తాజా పరిణామాలతో ఈ ప్రచారం జోరందుకుంది. ఆయనను త్వరలోనే రాజ్యసభకు పంపించేందుకు ఆప్ ముమ్మర సన్నాహాలు చేస్తున్నట్లు కథనాలు వెలువడు తున్నాయి. అయితే, వీటిని పార్టీ తోసిపుచ్చింది.ప్రస్తుతం రాజ్యసభలో ఉన్న ఆప్ ఎంపీ సంజీవ్ అరోఢాను పార్టీ పంజాబ్ ఉప ఎన్నికల బరిలో నిలబెట్టింది. త్వరలో జరగబోయే లూథియానా వెస్ట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిగా సంజీవ్ పేరును ఖరారు చేస్తూ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీంతో కేజీవ్రాల్ పార్లమెంట్ ప్రవేశంపై వార్తలు గుప్పుమన్నాయి. సంజీవ్ అరోఢా 2022లో పంజాబ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 2028లో ముగియనుంది. కాగా.. లూథియానా వెస్ట్ నుంచి ఎన్నికైన ఆప్ ఎమ్మెల్యే గుర్‌ప్రీత్ గోగి గత నెల మరణించడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో పార్టీ సంజీవ్‌ను బరిలోకి దించింది. ఉప ఎన్నికల్లో ఆయన గెలుపొందే అవకాశాలు ఎక్కువే ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆయన ఎమ్మెల్యేగా గెలిచి, ఆ పదవిలో కొనసాగాలనుకుంటే.. రాజ్యసభ సభ్యత్వాన్ని ఖాళీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పెద్దల సభలో ఖాళీ అయ్యే ఆ స్థానానికి కేజీవ్రాల్‌ను పంపించాలని ఆప్ భావిస్తున్నట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.అయితే, ఈ ప్రచారాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ ఖండించింది. అవన్నీ వదంతులేనని ఆప్ పంజాబ్ విభాగ అధికార ప్రతినిధి జగ్తర్ సింగ్ వెల్లడించారు. కేజీవ్రాల్‌ను రాజ్యసభకు పంపించే అంశంపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా ఈ ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఇక, ఇటీవల జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన పార్టీ అధినేత కేజీవ్రాల్ కూడా ఓడిపోయారు. ఆయన పోటీ చేసిన న్యూదిల్లీ శాసనసభ నియోజకవర్గం నుంచి భాజపా నేత పర్వేశ్‌వర్మ విజయం సాధించారు. ప్రస్తుతం దిల్లీ అసెంబ్లీలో



మాజీ సీఎం ఆతిశీ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఈక్రమంలో పార్లమెంటులో ఉండడమే శ్రేయస్కరమని కేజ్రీవాల్ భావిస్తున్నారు. లేకుంటే పార్టీని కాపాడుకోవడం కష్టం కావచ్చు.

# కుంభమేళాలో హరహరమహదేవ్

- **భారీగా తరలివచ్చిన భక్తజనం**
- **చివరిరోజు..శివరాత్రి కావడంతో పుణ్యస్నానాలు**

ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి26( వెలుతురు):

ప్రయాగ్‌రాజ్‌లో అత్యంత వైభవంగా మొదలైన మహాకుంభమేళాకు చివరి రోజు కావడంతో లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారు. మహాశివరాత్రి కావడంతో భక్తులు పుణ్యస్నానాలకు పోటెత్తారు. పుణ్యతిథి కావడంతో భారీగా భక్తుల తరలివచ్చారు. జనవరి 13న మొదలైన ఈ ఆధ్యాత్మిక వేడుక ఇక ముగియనుంది. ఈక్రమంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు తరలివచ్చారు. 'హర హర మహాదేవ్' నామస్మరణలతో త్రివేణీ సంగమం ఘాట్లు మార్మోగాయి. ఇప్పటివరకు 64 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు రాష్ట్రప్రభుత్వం పేర్కొంది. ఈ కుంభమేళాలో నేడు చివరి అమృత్ స్నానం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అధికారులు భక్తులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు. ఇక, ఈ ఏర్పాట్లను గోరఖ్‌నాథ్ కంట్రోల్ రూమ్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఇదిలాఉండగా.. కొన్నిరోజుల క్రితం మౌని అమావాస్య, వసంత పంచమి వంటి ముఖ్యమైన రోజుల్లో భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవునా వాహనాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈసారి భక్తులు



ట్రాఫిక్‌లో చిక్కుకుపోకుండా ఉండేందుకు కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్ గా అధికారులు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి దీన్ని అమలుచేశారు. స్థానికుల కోసం నిత్యావసర సరకులు తీసుకొచ్చే వాహనాలను మాత్రమే అనుమతించారు. కుంభమేళా ముగిశాక భక్తులు క్షేమంగా తిరుగు పయనం అయ్యేలా ప్రయాగ్‌రాజ్ నుంచి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు బుధవారం 350 రైళ్లను రైల్వేశాఖ నడుపుతోంది. జనవరి 13న ప్రారంభమైన ఈ కుంభమేళా దాదాపు 45 రోజులుగా కొనసాగుతోంది. ఇప్పటికే రికార్డ్ స్థాయిలో 63.36 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవంగా కుంభమేళా నిలిచింది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం దగ్గర కోట్లాది మంది భక్తులంతా పుణ్యస్నానాలు ఆచరించారు. ఇదిలా ఉంటే ఈ కుంభమేళాకు యూపీ ప్రభుత్వం ప్రగడ్బందీగా ఏర్పాట్లు చేసింది. తాత్కాలిక గుడారాలు, టాయిలెట్లు ఏర్పాటు చేసింది. అలాగే ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసింది. ఇక తప్పిపోయిన వారి సమాచారం తెలియజేసేందుకు 24 గంటలు సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వైద్య సౌకర్యాలు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఇక ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ కుంభమేళా జరుగుతుంది. అయితే ఈసారి ఊహించని రీతిలో భక్తులు రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పెట్రోల్, ఆహార కొరత ఏర్పడింది. ఇక జనవరి 26న మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 30 మందికి పైగా మరణించగా, 60 మందికి పైగా గాయపడ్డారు. ఇక న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో కూడా మరో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు అంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తిప్పికొట్టారు.

## కుంభమేళా నుంచి వస్తుండగా ప్రమాదం

- **రాజ్యసభ ఎంపి మహువా మాజీకి గాయాలు**

**రాంచీ,ఫిబ్రవరి26( వెలుతురు):**

కుంభమేళా నుంచి తిరిగొస్తుండగా బుధవారం తెల్లవారుజామున ఝార్ఖండ్ రాజ్యసభ ఎంపీ మహువా మాజీ వాహనానికి ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలవగా రాంచీలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఝార్ఖండ్ ముక్తి మోర్చా కు చెందిన ఎంపీ మహువా తన కుమారుడు, కోడలితో కుంభమేళాకు వెళ్లి బుధవారం తెల్లవారుజామున తిరిగివస్తుండగా.. ఝార్ఖండ్‌లోని లతేహార్ ప్రాంతంలో ఆగి



ఉన్న ఓ ట్రక్కును వీరి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎంపీకి, ఆమె కుటుంబసభ్యులకు గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం రాంచీలోని రిమ్స్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఎంపీ చేతికి పలు ఫ్రాక్చర్లు అయ్యాయని, ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

## కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్స్ బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మద్దతు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం

- బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:** కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్స్ బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రసన్న హరికృష్ణకు బీఆర్ఎస్ ఎంఎల్సీ కవిత మద్దతు తెలిపడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని పార్టీలు కూడా బీసీ నినాదాన్నే ఎత్తుకుంటున్నాయని అన్నారు. ప్రసన్న హరికృష్ణ గెలుపు బీసీల గెలుపుగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

## శివాలయంలో భక్తులకు పలహారం పంపిణీ చేసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్





**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:** బుధవారం రోజున మహాశివరాత్రి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ విట్టల్ వాడి లోని శివాలయంలో భక్తులకు పలహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, పరమేశ్వర్ అండ్ బ్రదర్స్, ప్రియ రాజ్ సంజీవరెడ్డి రమేష్ జైస్వాల్ సందీప్ హితేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర చేనేత వస్త్ర పరిశ్రమ సంస్థకు హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా నియమితులైన డా.భూక్య కృష్ణ నాయక్ ను అభినందించిన ఓయు మిత్రబృందం



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:**



తెలంగాణ రాష్ట్ర చేనేత వస్త్ర పరిశ్రమ సంస్థకు హైకోర్ట్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా నియమితులైన డా.భూక్యా కృష్ణ నాయక్ గారిని ఓయూ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద సత్కరించారు. కృష్ణా నాయక్ సుమారు 16 సంవత్సరాల నుండి న్యాయవాద వృత్తిలో ఉంటూ పేదల పక్షాన అనేక వాదనలు హైకోర్టులో వినిపించారు. న్యాయ శాస్త్రంలో పీహెచ్డీ చేసి సుమారు ఒక సంవత్సరకాలం సంగారెడ్డి లో ఉన్న ప్రభుత్వ న్యాయ కళాశాలకు ప్రిన్సిపాల్ గా పని చేశారు. నా మీద నమ్మకంతో నాకు ఈ అవకాశం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి అడ్వకేట్ జనరల్ గారికి, అడిషనల్ అడ్వకేట్ జనరల్ గారికి ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ నాయక్, డా. రమేశ్ రాథోడ్,ఏజీపీ.కిషన్ నాయక్, డా.కృష్ణరాథోడ్, అడ్వకేట్.లక్ష్మణ్ నాయక్, డా.నాగేశ్వర రావు, చంద్రశేఖర్, గోపాల్, నాగేశ్వర్, విజయ్ మరియు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బండారు రవి కుటుంబంను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి నాయకులు

**గజ్వేల్ వెలుతురు ఫిబ్రవరి 26:**



గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకులు మాదడి జశ్వంత్ రెడ్డి, మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ కొన్ని రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకొని మరణించిన బండారు రవి గారి కుటుంబం ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పంజాల వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,భీం కూమర్,శాతం స్వామి, నరసింహ రెడ్డి,కూమర్ గౌడ్, లక్ష్మణ్ రెడ్డి, వినోద్ కుమార్,మణికంత ,భాను,మహెష్, మల్లేష్, మహెందర్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన దశరథ్..



**వెలుతురు,హైదరాబాద్ 26 ఫిబ్రవరి :** మహాశివరాత్రి జాతర సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా లో ఉన్న నవదుర్గ అమ్మవారికి తె లుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జే. దశరథ్ కుటుంబ స భ్యులతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పూజా రులు ఆయన సాంప్రదాయ దుస్తు లు ధరించి, చిత్తరమ్మ అమ్మవారి దేవా లయం దగ్గర నుంచి నెత్తిపై పట్టు వస్త్రాలు పెట్టి కార్యకర్తలు, కుటుంబ సభ్యులతో కలిసి నడిచి, అమ్మ వారి గుడిలో సమర్పించారు. మేళ తాళాలు పూర్ణకుంభంతో ఆలయ పెద్దలు స్వాగతం పలికారు. పట్టువ స్త్రాల సమర్పణ అనంతరం అమ్మ వారికి కుంకుమార్చన, అష్టోత్తర పూజాది కార్యక్రమాలు నిర్వహించి వండితు ల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..తెలుగు రాష్ట్రాల ప్రజలంద రూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపా రు. ఏపీ సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించినట్లు ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పునర్వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో ఆలయ కమి టీ సభ్యులు, పార్టీ నాయకులు కా ర్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిపిస్తున్న స్కోప్ సంస్థకు అభినందనలు: డాక్టర్ శ్రీరామ్





**మెదక్ జిల్లా వెలుతురు ఫిబ్రవరి 26:** ఏడుపాయల వనదుర్గ మహా శివరాత్రి సందర్భంగా స్కోప్ టీ ఐ మెదక్ అండ్ ఎల్ డబ్ల్యూ ఎస్ ప్రాజెక్టు స్టాఫ్ బుధవారం రోజున మన ఏడుపాయల జాతర యందు ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమాలు కల్పించటం జరిగింది . అందులో భాగంగా జాతరకు వచ్చిన వారికి హెచ్ఐవి పరీక్షలు కూడా చేయడం జరిగింది. ముఖ్యంగా మన గ్రామీణ ప్రాంతాలలో సుఖ వ్యాధులు మరియు హెచ్.ఐ.వి నివారణకు అవసరమైన సమాచారము పరిజ్ఞానము నైపుణ్యాలతో ప్రమాదకర ప్రవర్తన గల వ్యక్తులు, వ్యాప్తి అవకాశాలు ఉన్న స్త్రీ,పురుషుల దగ్గరకు వెళ్లి వారిలో ప్రమాదకర ప్రవర్తనలను తగ్గించడము. స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా జాతరకు వచ్చిన ప్రజలకు హెచ్.ఐ.వి ఎయిడ్స్ పైన మరియు సుఖ వ్యాధుల పైన టీబి పైన అవగాహన కల్పించడం జరిగింది. హెచ్.ఐ.వి పరీక్షలు కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమము లో మెదక్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీ రామ్,



అడిషనల్ డీ.ఎం.హెచ్వో డాక్టర్ నవీన్, స్కోప్ సంస్థ టీ . ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.ఉప్పలయ్య, ప్రాజెక్టు మేనేజ ర్ అనిల్ కుమార్,జి.ఎన్.ఎమ్. ఎల్లమ్మ, ఎల్డబ్ల్యూఎస్ డిఆర్పి రాజ్ కుమార్, అవుట్రిచ్ వర్కర్స్ పుష్పలత, సులోచన,విజయమ్మ ,స్రవంతి, స్వప్న,ఉమారాణి, సూపర్వైజర్ జ్యోతి, ప్రభాకర్ పాల్గొన్నారు.

## అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం



### మహాశివరాత్రి సందర్భంగా శివాలయానికి పోటెత్తిన భక్తులు

**శంకర్పల్లి వెలుతురు ఫిబ్రవరి 26**

శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా బుధవారం భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఎంతో ప్రాముఖ్యత పొందిన శివాలయానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్సీపి నాయకురాలు, యాంకర్ శ్యామల స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే, యాంకర్ లకు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాలను అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రజలందరూ స్వామివారి కృపతో అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో కష్టాలన్నీ తొలగి ప్రశాంతంగా కలకాలం ఉండాలని ఆ మరకత లింగేశ్వరుడిని వేడుకున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున మరకత లింగాన్ని దర్శించుకుంటే సకాల కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకమని, అందుకే ఇతర జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు మహాశివరాత్రి రోజున మరకత లింగేశ్వరుడిని దర్శించుకుంటారని అన్నారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయిన ఎస్ ఐ, కానిస్టేబుల్

- నిర్మల్ జిల్లా- భైంసా లో సంఘటన



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 26:** “కల్లును అమ్మడానికి లైసెన్స్ గల ప్రదేశములలో, అక్రమంగా కల్లును అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవడానికి” అధికారంగా అనుకూలతను చూపేందుకు ఫిర్యాదుధారుని నుండి 10 వేల రూపాయలు లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన నిర్మల్ జిల్లా, భైంసా మండలంలోని ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ పోలీసు స్టేషన్ లోని సబ్-ఇన్స్పెక్టర్ పాటిల్ నిర్మల ,కానిస్టేబుల్ సాలికె సుజాత లు, కాగా ఏసీబీ అధికారులు విరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు , అలాగే ఏ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే వెంటనే 1064కు డయల్ చేయండి అంటూ ఏసీబీ అధికారులు తెలిపారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలే తప్ప అవినీతికి పాల్పడవద్దని ఏసీబీ అధికారులు హెచ్చరించారు.

## దేవాలయ వార్షిక మహొత్సవంలో పాల్గొనాలని ఎంపీ ఈటల కు ఆహ్వానం



**వెలుతురు, వనస్థలి పురం, ఫిబ్రవరి 26:** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీలో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థాన షష్ఠమ వార్షిక మహొత్సవంలో ముఖ్య అతిథిగా హాజరు కావాలని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని బుధ వారం నాడు కాలనీ వాసులతో కలిసి ఆహ్వాన పత్రికను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఎంపి ఈటల రాజేందర్ కుఅందజేశారు,ఈ కార్యక్రమంలో హై కోర్టు కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, కాలనీ ప్రతినిధులు చంద్రశేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి , నాగరాజు, వెంకటేశ్వరరావులతో పాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు,ద

## అందంగా ముస్తాబుఅవుతున్న వై ఎస్ ఆర్ ఫాంటెన్ జంక్షన్ సర్కిల్



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 26:** రంగారెడ్డి జిల్లా ఎల్ బి నగర్ నియోజక వర్గం కామినేని హాస్పిటల్ సర్కిల్ వద్ద అందమైన వై ఎస్ ఆర్ ఫాంటెన్ సర్కిల్ జంక్షన్ త్వరలోనే ప్రజలకు కనువిందు చేయనుంది అంతే కాకుండా బాటసారులకు ఎంతో ఆకర్షణ గా ఉండనుంది, అయితే ఇక్కడ 60 లక్షల వ్యయం తో ఎల్ బి నగర్ నుంచి నాగోల్ కు వెళ్లే దారిలో కామినేని హాస్పిటల్ వద్ద వై ఎస్ ఆర్ జంక్షన్ లో అత్యంత సుందరీకరణ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి, అయితే ఇక్కడ నిర్మించనున్న ఫౌంటెన్ డిజిటల్ చిత్రాలను జి హెచ్ ఎం సి అధికారులు విడుదల చేశారు,అలాగే గతంలో ఉన్న వై ఎస్ ఆర్ జంక్షన్ రింగ్ సర్కిల్ పేరుతో ఇక్కడ నిర్మించనున్న ఫాంటెన్ తో డీ వీ ఎం కాలేజీ,మన్సూరాబాద్ లకు వెళ్లడానికి ఈ రోడ్డు చాలా సౌకర్యం గా ఉంటుందని అధికారులతో పాటుగా ప్రజలు తెలిపారు, అయితే ఇక్కడ మొదటగా వై ఎస్ ఆర్ జంక్షన్ సర్కిల్ ను కొంచం కుదించి ఇప్పుడు అందమైన వై ఎస్ ఆర్ జంక్షన్ ను 60 లక్షలు ఖర్చు చేసి సుందరమైన సర్కిల్ ఏర్పాటు చేసి ప్రయాణికులకు బాటసారులకు కనువిందు చేయడానికి ప్రణాళికలు రూపొందించి పనులు పూర్తి చేయడానికి వేగంగా అడుగులు వేస్తున్నారు.

## ఏకాంబరనాథ స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు

**కూకట్ పల్లి, వెలుతురు ఫిబ్రవరి 26:** కేపిహెచ్ బి కాలనీ, రోడ్ నెంబర్ 3 లోగల శ్రీచక్ర అధిష్టాన కామాక్షి సమేత ఏకాంబరనాథ స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తుల సందడి మధ్య, ఆలయం ఆనందోత్సాహంగా మారింది. అర్చకులు తెల్లవారుజాము నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్నారు. భక్తులు క్యూలైన్లో భక్తిశ్రద్ధలతో బార్లు తీరారు. వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఆలయ చైర్మన్ పివి శ్రీ రమణ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా, ఆలయం చుట్టూ రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించింది. భక్తులు ఈ దివ్యమైన క్షణాలను ఆస్వాదిస్తూ, స్వామివారిని దర్శించుకుంటున్నారు.

# ఓటుకు విలువివ్వాలు..!!

రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 26

**"పట్ట"భద్రులు
పట్టలేని పట్టువిడుపులలో..
"టీ"చర్లూ
చీటింగ్ ల మీటింగ్ లలో..
ఒట్టి వాగ్ధానాల మాయాజాలంలో
ఎరక్క ఇరుక్కొని
ఓటేసి తమకు తామే పోటేసుకొని
నాలుక కర్చుకుంటే ఎలా?
ప్రసంగాలు వ్యాసంగాలు
నమ్మించే నవరసంగాల
నడిసంద్రంలో నడయాడి
తాకట్ల తక్కెట్లో తూకం వేసి
ఎంతో విలువైన ఓటును
తప్పుదారి మళ్ళించుకొని
మనసు కుళ్ళించుకుంటే ఎలా?
పల్లి పట్టీల మాటల ముట్టీలకు
సంధీలవ్వక సందివ్వక
అవకాశ వాదానికి చుట్టీ పెట్టేసి
ఉపకారానికి ఊతమిచ్చే
ఉత్తములకు ఓటెయ్యకుంటే ఎలా?
రంగుల అద్దకాలకు రంజు పడి
మనసుకు రంగంటించుకోకుండా
రంగులు మార్చే ఊసరవెల్లుల
ఆనవాళ్ళు అనవసరమనుకొని
ఓటుతో వాతలు పెట్టకుంటే ఎలా?
పట్టభద్రులైనా టీచర్లైనా
కులం కాని కలంతో
మతం లేని మనసుతో
పైకం ఎరుగని చేతనంతో
విజ్ఞులై యోచించి ఓటివ్వాలి
యోగ్యునికి ఎమ్మెల్సీగా చోటివ్వాలి!!
మీరు వేసే ఓటుకి మీరే విలువివ్వాలి!!!**



**- పాల్వంచ హరికిషన్**
**9502451780**

# అనుమానాస్పద మృతి



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 26**
ఏమనగా పిర్యాదు అయిన వేముల కొండ గ్రామానికి చెందినా కొలగాని మహేష్ , తండ్రి కొలగాని వెంకటేష్, వయస్సు 58 సం// రాలు తేది 25.02.2025 నాడు మధ్యాహ్నం 2.00 గంటల సమయం లో తను చేసే మేస్త్రి పని గురించి లక్ష్మపురం రాగా సాయంత్రం అయిన ఇంటికి రాక పోవడం తో రాత్రి అందజ 09.00 గంటల సమయం లో మృతుడి భార్య ఫోన్ చేయగా వస్తున్న నని చెప్పినాడని తేది 26.02.2025 రోజు ఉదయం 06.00 గంటల సమయం లో వాకింగ్ కు వెళ్ళిన లక్ష్మపురం గ్రామానికి చెందినా జోగుల నరసింహ మూసి బ్రిడ్జి కింద ఒక వ్యక్తి మరణించినట్లుగా చూసి మోటార్ సైకిల్ పై ఉన్న నెంబర్ ఆదారంగా పిర్యదికి ఫోన్ చేయగా పిర్యాది వచ్చి చూసి చని పోయినది. తన తండ్రి అని గుర్తించినాడని మృతుడు తన మోటార్ సైకిల్ పై ఇంటికి వెళ్ళుతూ తనకు తానుగా కాని మరేదైన వాహనం డి కొట్టడం వల్ల కాని మూసి బ్రిడ్జి కింద పడి చని పాయినట్లు గా పిర్యాదు రాగా, కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నానని రామన్నపేట ఎస్సై మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపినారు.

# ఘనంగా చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చేవెళ్ళ వెలుతురు ఫిబ్రవరి 26**
చేవేళ్ళ పార్లమెంట్ సభ్యులు, మరియు భారత పార్లమెంట్ విప్ కోం్డ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినం సంధర్భంగా చేవేళ్ళలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంకర్పల్లి బిజేపి సినియర్ నాయకులు, జిల్లా నాయకులు, మున్సిపల్ నాయకులు , ఎంపిని కలిసి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే శంకర్పల్లి మున్సిపల్ మరియు మండల కేంద్రం లో, చేవేళ్ళ మాజి ఎమ్మెల్యే , నియోజకవర్గం బిజేపి ఇంచార్జ్ కేఎస్ రత్నం సమక్షంలో, బర్త్డే కేక్ కట్ చేసి, ప్రతి సంవత్సరం ఎంపి శ్రీ విశ్వేశ్వర్ రెడ్డి ఫౌండేషన్ తరపున , మండల , మున్సిపల్ లోని టేన్త్ క్లాస్ టాపర్ లకు బ్యాంక్ చేక్కు అమౌంట్లు బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర నాయకులు ఎల్ ప్రభాకర్ రేడ్డి, జిల్లా అభివృద్ధి కమిటి సభ్యులు ప్రభాకర్ రేడ్డి, మాజి మార్కెట్ కమిటి చేర్మేన్ పరమేశ్వర్ రేడ్డి, బిజేపి జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్న, మున్సిపల్ బిజేపి అధ్యక్షులు దయాకర్ రేడ్డి, నాయకులు, మాశేట్టి పాండు, రాములు, వీరేందర్ , లోకేష్, సానికే ప్రవిణ్, బిసోల్ల వేంకట్, ఓడిఎఫ్ అంజనేయులు, వేంకట్ రాంరేడ్డి, హరిగౌడ్, బిజేపి కార్యకర్తలు, మరియు పాఠశాల విధ్యర్థులు, వారి పేరేంట్స్ పాల్గొన్నారు.



# ఆర్గానిక్ ఫ్రెష్ ఫుడ్ జ్యూస్ సెంటర్ ను ప్రారంభించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ కందుల హనుమంతు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 26**
మత్స పారిశ్రామిక కందుల హనుమంతు మాట్లాడుతూ, ఆర్గానిక్ జ్యూస్ తాగడం వలన ఎండ తీవ్రతను, అధిగమించేందుకు ఆర్గానిక్ జ్యూస్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తాయని. సేంద్రియ పండ్ల రసాలు తో తయారు చేసిన జ్యూస్ తాగాలని కోరారు . ప్రోపరేటర్ కందుల శివప్రసాద్ మాట్లాడుతూ, యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తూనే, ఇలాంటి సైడ్ బిజినెస్ చేసుకుంటే ఆర్థికపరమైన సమస్యలు రాకుండా అధిగవించవచ్చని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో. కందుల సాయి, వనం చంద్రశేఖర్, పెద్ద బోయిన మనీ, నంగునూరివిజయ్, కేశవ దాస్, వెంకటేశం,.కందుల మని, రావులు పెద్ద బోయిన మురళి ,మినుముల సందీప్,కందుల మహేష్, తెల్ల చంద్రశేఖర్, పోలేపాక సాయి, రాహుల్ల్ చిన్న, పాక యాదయ్య, ఓం ప్రకాష్.రవి తదితరులు పాల్గొన్నారు


# గుంతలమయంగా మారిన గొల్లగూడెం రోడ్డుకు మరమ్మతులు చేయించిన బీజేపీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు ఫిబ్రవరి 26:**
సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ గొల్లగూడెం, నాగవారిగూడెం గ్రామాలకు బీటీ రోడ్డు వేయాలని అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిదులకు వినతి పత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేదు. ఆ రోడ్లను పట్టించుకున్న నాధుడే లేడు, నేడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గొల్లగూడెం గ్రామంలో జరిగే శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పూర్తిగా గుంతలమయంగా మారిన గొల్లగూడెం రోడ్డును మట్టి పోయించాలని ఆ గ్రామ ప్రజలు కోరిన వెంటనే టిప్పర్లతో మట్టి పోయించి రోడ్డును బీజేపీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్ మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వర్తించిన గొల్లగూడెం బూత్ అధ్యక్షులు గోధుమగడ్డ జంగారెడ్డి, మండల నాయకులు సుర్వి లింగస్వామి గౌడ్, గోధుమగడ్డ నరేందర్ రెడ్డి, గోధుమగడ్డ మధు రెడ్డి, గోధుమగడ్డ రంజిత్ రెడ్డి, సుర్వి వెంకటేష్ గౌడ్, నరేష్ గౌడ్ గ్రామంలోని తదితరులు పాల్గొన్నారు.



# పగడ్బందీగా ఎమ్మెల్సీ ఓట్లు





**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 26**
మొత్తం ఓట్లు 59,పురుషులు 37 స్త్రీలు 22, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు 19 మంది ఎన్నికలకు ముస్తాబైన రామన్నపేట పోలింగ్ సెంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రగడ్బందీ గా ఎన్నికలు నిర్వహిస్తాం.లాల్ బహదూర్ రామన్నపేట ఎమ్మార్వో

# మహా శివరాత్రి పర్వదినాన శివ లింగానికి అభిషేకం చేసిన జాజుల లింగంగౌడ్ దంపతులు





**నాచారం వెలుతురు ఫిబ్రవరి 26:**
ఆదిదేవుడైన శంకరునికి ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి అని నిబద్దతకు,అంచలంచల విశ్వాసానికి ప్రతీకగా ఉపవాస దీక్షలతో జాగారాలతో సృష్ఠి లయకారునిగా శివున్ని భక్తి ప్రవత్తులతో కొలుచుకునే పండుగ మహా శివరాత్రి పర్వదినం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ సతీ సమేతంగా లింగానికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన ఆ పరమ శివుడు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే గాంధీ కి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి ఫిబ్రవరి 26 వెలుతురు:**
మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని రామకృష్ణ వీధి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ, దొడ్ల వెంకటేష్ గౌడ్, లతో కలిసి ఆయన దీనబంధు కాలనీ, వెంకటేశ్వర్ నగర్, ఆల్విన్ కాలనీ, ఎల్లమ్మబండ లోని పలు శివాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక నిర్వహించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...




**కూకట్ పల్లి ఫిబ్రవరి 26 వెలుతురు:**
మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని ఇంద్రహిల్స్ శివాలయంలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ నాయక్, కాశినాథ్ యాదవ్, మహిపాల్ గౌడ్, రామారావు, బాలస్వామి, గుల్ల కృష్ణ, నరసింహులు, రంజిత్, కళ్యాణ్, రమేష్, చోడి రమణ, విజయ్ పాటిదర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి ప్రత్యేక పూజలు...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 26 వెలుతురు:**
కూకట్పల్లి గ్రామం పాత శివాలయం, దీనబంధు కాలనీ లోని శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయాల్లో బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ను ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.





ఎస్సెల్బీసీ టన్నల్ ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి

సహాయక చర్యలు చేపడుతున్న అధికారులతో సమావేశం

సహాయక చర్యలు చేపడుతున్న తీరు ఎదురవుతున్న సమస్యలపై ఆరా...

ఘటన జరిగిన తీరును చేపడుతున్న సహాయక కార్యక్రమాలను ఎదురవుతున్న సమస్యలను వాటిని ఎలా అధిగమిస్తున్నామనే విషయాలను వివరించిన అధికారులు...

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి కామెంట్స్....

సంఘటన జరగడం చాలా దురదృష్టకరం

ఐదు రోజులుగా నిద్రగారాలు మాని సహాయక చర్యలు చేపడుతున్నారు

కన్స్ట్రక్షన్ ఫీల్డ్ లో నాకున్న అనుభవంతో ఈ సమస్య నుండి బయటపడడానికి దేశవ్యాప్తంగా ఉన్న నిష్ణాతులతో మాట్లాడుతున్నాను..

దీంట్లో ఎక్స్పర్ట్ అయిన హర్పాల్ సింగ్ గారితో ఫోన్లో మాట్లాడా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాలతో మా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి దగ్గరుండి సహాయక చర్యలపై సమీక్ష చేస్తున్నారు

ప్రమాదంపై బిఆర్ఎస్ ట్రోల్స్ చేయడం బాధాకరం

10 సంవత్సరాలుగా ఎస్ఎల్బీసీకి ఏమీ చేయని బిఆర్ఎస్ చిల్లర రాజకీయం చేస్తుంది

హరీష్ రావు ఇక్కడికి వచ్చి రాజకీయం చేయొద్దు, సహాయక చర్యల వాతావరణాన్ని చెడగొట్టొద్దు....

నాగర్ కర్నూల్ దోమల పెంట వెలుతురు ఫిబ్రవరి 26

## శ్రీ కైలాసగిరి శివాలయంలో పోటెత్తిన భక్తులు



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని శ్రీ కైలాసగిరి శివాలయంలో భక్తులు బోలా శంకరుని దర్శించుకోవడానికి ఉదయం నుండి బారులు తీరారు. ఒక్క జహీరాబాద్ ప్రాంతం నుండే కాకుండా వివిధ గ్రామాల నుండి భక్తులు వచ్చి శివుని దర్శించుకున్నారు. కైలాసగిరి శివాలయంలో ఉదయం నుండి పరమేశ్వరునికి అభిషేకాలు రుద్రాభిషేకం పత్రిచే అలంకరించి భక్తులు పూజలు చేశారు. అనంతరం భక్తులు వారి కోరికలు, మొక్కులు నెరవేర్చుకున్నారు. కైలాసగిరి శివాలయంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, మాజీ ఎంపీ బీపీ పాటిల్ పరమేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు గణేష్ స్వామి నందు స్వామి భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**జహిరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జహిరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్ పట్టణంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగానికి అభిషేకం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, పూజారులు స్వాగతం పలికి, తీర్థప్రసాదాలను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో , ఉపవాస దీక్షలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనసుకు ప్రశాంతతను కలిగిస్తాయని అన్నారు. నియోజకవర్గ ప్రజలంతా శివరాత్రి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆ మహా శివుని కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కందెం నర్సింహులు, ఎయంసి డైరెక్టర్ శేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేతకీలో ప్రతేక్య పూజలు చేసిన యంపి సురేష్ శెట్కార్, మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్





**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కేతకీ సంగమేశ్వర స్వామి వారిని జహీరాబాద్ యంపి సురేష్ కుమార్ షేట్కర్, మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు వారికి ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరమేశ్వరుడి ఆశీస్సులు, కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మంతరావు పటేల్, శ్రీనివాస్ రెడ్డి, జహిరాబాద్ పట్టణ అద్యక్షుడు కందెం నర్సింహులు, మాజీ జడ్పిటిసి బాస్కార్ రెడ్డి, నాయకులు అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, సృజన్ పటేల్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ దంపతులు



**జైనథ్ మండలం వెలుతురు ఫిబ్రవరి 26:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జైనథ్ మండలం స్వగ్రామం ఆడ లో గల శివాలయాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కుటుంబ సమేతంగా బుదవారం దర్శించుకున్నారు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు, ఆలయ కమిటి సభ్యులు, నిర్వాహకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపి పరమ శివుడిని కొలిచారు. అంతకుముందు గ్రామంలో నిర్వహించిన పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.... పరమ శివుడి కృపా కటక్షలతో ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని అన్నారు. ప్రజలందరికి మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియచేశారు.



## నేడే ఎం. ఎల్. సి. ఎన్నికల పోలింగ్

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 26**
మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికలలో భాగంగా ఈ రోజు పోలింగ్ నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ ఈ రోజు ఉదయం 8 గం?ల నుండి సాయంత్రం 4 గం?ల వరకు జరుగుతుందని, ఇందు కొరకు ర్యాండమైజేషన్ లో కేటాయించిన ప్రకారంగా ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో 60 మంది ప్రిసైడింగ్ అధికారులు, 181 మంది పోలింగ్ అధికారులు, 25 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున పట్టభద్రుల ఎన్నికలో 19 వేల 41 మంది పురుషులు, 11 వేల 880 మంది మహిళలు, ఉపాధ్యాయుల ఎన్నికలో 999 మంది పురుషులు, 665 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని, జిల్లాలో ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో 8 కామన్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులు బాద్యతాయుతంగా నిర్వహించాలని, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాళ్ల దాడిలో చిన్నారి మృతి

- క్యాన్సర్‌గా చిత్రీకరణపై విచారణకై డిమాండ్
- మాజీ మంత్రి డా. ఏ చంద్రశేఖర్ కు మెమోరాండం అందజేత.



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం అంతారం గ్రామంలో ఈ నెల 11న రాళ్ళ దాడిలో తీవ్ర గాయాలై దవాఖానలో చికిత్స పొందుతూ 16న మరణించిన 15 ఏళ్ల అలియ బేగం అనే చిన్నారికి, ఆసుపత్రి నివేదికలో "క్యాన్సర్ కారణంగా మృతి చెందిందని" పేర్కొనడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై విచారణ జరిపించాలని కోరుతూ కోహిర్ మండల మాజీ కో-ఆప్షన్ మెంబర్ లైక్ అహ్మద్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి డా. ఏ చంద్రశేఖర్‌కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ, "రాళ్ల దాడిలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారికి వేరే కారణంగా మృతి చెందినట్లు చూపించడం అన్యాయమైన చర్య అని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే దర్యాప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. చిన్నారి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వాన్ని ఆశ్రయించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్, అయూబ్ సహారా, కోహిర్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాక్షరి మంత్రంతో మార్మోగిన శివాలయాలు





**కొల్చారం, వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 26:**
కొల్చారం మండల వ్యాప్తంగా శివాలయాలు శివ పంచాక్షరి మంత్రంతో మార్మోగాయి. మండల పరిధిలోని రంగంపేట, వరిగుంతం, చిన్నగనాపూర్, పైతర తదితర గ్రామాలలో మహాశివరాత్రి పురస్కరించుకుని ప్రజలు భక్తిశ్రద్ధలతో శివాలయాల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి, భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రమైన కొల్చారం భద్రకాళి సమేత వీరభద్ర ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి అర్చనతో ప్రారంభమై, ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం ఆలయ ఆవరణలో వీరభద్ర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉపవాస దీక్షను విరమించిన భక్తులకు ఉచిత పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 26**
నేడే జరగనున్న మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ లో జిల్లాలో అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యాలయాలు / సంస్థలు/ ప్రభుత్వ పాఠశాలలు/ విద్యా సంస్థలకు ఈ నెల 27న పోలింగ్ రోజు, 26న పోలింగ్ ముందు రోజు, మార్చ్ 3వ తేదీ కౌంటింగ్ రోజులలో వేతనంతో కూడిన సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు.



## శివరాత్రి ని పురస్కరించుకొని అన్నదానం

- జనహిత అన్నపూర్ణ 315 వ వారం
- కీ.శే. మచ్చ రవి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 26**
జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 315 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ... అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 315 వ సారి దాత జగిత్యాల వాస్తవ్యులు కీ.శే. మచ్చ రవి జ్ఞాపకార్థం వారి మిత్రులు 10వ తరగతి 1983-84 బ్యాచ్ పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ హైస్కూల్, కాగజ్ నగర్ యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటల నిబంధన పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 26**
ఈ రోజు జరిగే మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉన్నందున ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 48 గంటల నిబంధనను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ సభలు, సమావేశాలు, ఊరేగింపులు జరుపకూడదని తెలిపారు. ప్రచార, ప్రసార, ఇతర ఉపకరణాలు, ఇంటింటి సందర్శన, ఇతర ప్రచార కార్యక్రమాలు అన్ని నిబంధనకు లోబడి ఉంటాయని, ఎక్సైజ్ చట్టం ప్రకారం అన్ని పరిమితులు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచారం, మొబైల్ ఫోన్ల వాడకం, వాహనాలపై ఆయుధాలతో వెళ్లడం, రవాణా కోసం ఉపయోగించే ఏ రకమైన వాహనం ద్వారానైనా ఓటరును ప్రత్యక్షంగా, పరోక్షంగా పోలింగ్ కేంద్రానికి / బయటికి తీసుకువెళ్లే ఏర్పాట్లు చట్టరీత్యా నేరమని తెలిపారు. పోలింగ్ ప్రాంతంలో 5 కంటే ఎక్కువ మంది వ్యక్తులు కలిసి ఉండడాన్ని నిషేధిస్తూ ఆంక్షలు జారీ చేయడం జరిగిందని, 48 గంటల నిబంధన ఈ నెల 27న జరగనున్న పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు అమలులో ఉంటుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నూతనంగా వేసిన రోడ్డు తో శివ భక్తులకు ఆటంకం

- రెండు గంటల పాటు నిలిచిపోయిన వాహనాలు.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 26**
కోట్లాది రూపాయలు వెచ్చించి నూతనంగా రోడ్డు వేయడంతో, ఈ సంవత్సరం బుగ్గ జాతరకు సంతోషంగా వెళ్లి రావొచ్చు, అనుకున్నా భక్తులకు, తీవ్ర నిరాశే మిగిలి మరిన్ని కష్టాలు ఎక్కువయ్యాయి. వివరాల్లోకి వెళితే, బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో, దట్టమైన అడవిలో స్వయంభుగా ఐదు దశాబ్దాల పూర్వం వెలసిన శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో, ప్రతి సంవత్సరం శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. గతంలో మట్టి రోడ్డు మీదనే ఎడ్ల బళ్ళు, సైకిళ్ళు, ద్విచక్ర వాహనాల, ద్వారా జాతరకు వెళ్లి వచ్చే భక్తులు, రాను రాను రోడ్డు సౌకర్యం మెరుగు కావడంతో, బస్ సౌకర్యం కూడా కల్పించారు, అయితే ప్రస్తుత ఎమ్మెల్యే గడ్డం వినోద్ మిగిలిపోయిన రోడ్డును కోట్లాది రూపాయలు వెచ్చించి, ఎంతో కష్టంతో అటవీ శాఖ అధికారుల అనుమతి తీసుకుని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఆలోచనతో, బీటీ రోడ్డు నిర్మించారు. రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్, రోడ్డుకు ఇరువైపున మట్టి పోసి రోలింగ్ చేయకపోవడంతో, జాతరకు వెళ్లే భక్తుల వాహనాలు రోడ్ దిగడం కష్టంగా మారడంతో రెండు గంటలపాటు వాహనాలు ఎక్కడి కక్కడే ఆగిపోయి, ట్రాఫిక్ జామ్ అయింది, ఏమి చేయాలో తోచని భక్తులు అటవీ ప్రాంతంలోనే రోడ్డు ప్రక్కన వాహనాల నిలిపి కాలినడకన వెళ్లి దర్శించుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక వన్ టౌన్ సిఐ దేవయ్య, రూరల్ ఎస్సై రమేష్, హుటాహుటిన వెళ్లి వాహనాలను నెమ్మది నెమ్మదిగా, జరిపిస్తూ ట్రాఫిక్ జామ్ లేకుండా వాహనాలను పంపించడంతో, భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. కొత్త రోడ్డు వేశారు కదా, దేవాలయం వరకు వాహనాలపై ఎలాంటి కష్టం లేకుండా వెళ్లొచ్చు అనుకున్న భక్తులకు, తీవ్ర నిరాశే ఎదురయ్యింది. నిర్మించిన రోడ్డు సింగిల్ కావడం, ఇరువైపులా మట్టితో రోలింగ్ చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని, జాతర కోసమని త్వరత్వరగా రోడ్డు నిర్మాణం చేపట్టామని, మిగతా పనులు చేయాల్సి ఉందని, నిర్వాహకులు తెలిపారు.

# శివరాత్రికి పూజలు నిర్వహించిన సి పి

### వేలాల మల్లికార్జున స్వామి ఆలయం సందర్శించిన రామగుండం సీపీ

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 26**
రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్.,(ఐజి) జైపూర్ మండలం వేలాల మల్లికార్జున స్వామి ని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ఐపిఎస్., లతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ





మాట్లాడుతూ..... మహాశివరాత్రి సందర్భంగా వేలాల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖ ల సమన్వయం తో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జాతరకి వచ్చిన భక్తులు వంట వండుకోవడానికి వెలిగించిన పొయ్యిలు వంట అయిపోగానే వెంటనే ఆర్పి వేయాలి. అదేవిదంగా బోనాలు వండి దీపాలు పెట్టడం జరుగుతుంది చుట్టూ ఎండిన గడ్డి ఎండిన ఆకులు ఉన్నాయి కావున అనుకోని ప్రమాదం జరిగే అవకాశం ఉంది గనుక జాగారం ఉండేవారు తప్పకుండా తెలివితో ఉండి దీపాలను గమనిస్తూ ఉండాలని, ఈ విషయం లో ప్రజలు కూడా సహకరించాలని సిపి భక్తులకు, ప్రజలకు సూచించారు. ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా బారీకేడ్లు ఏర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతించడం జరుగుతుందని, దర్శనం కి వచ్చి వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రజలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవుని శీఘ్రు దర్శనం జరుగుతుందని. ఒక మంచి అనుభూతి తో ఆనందం గా వెళ్లే లాగా చూడాలి అని అధికారులకు సూచించారు. వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ నిర్వహించడం జరిగిందన్నారు తిరిగి వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, సీఐ శ్రీరాంపూర్ వేణు చందర్, ఆర్ ఐ సంపత్, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణలతో శైవ క్షేత్రాలు



మంచిర్యాలలో మహాప్రస్థానం



కిటకిటలాడుతున్న భక్తులు



అల్పాహారం అందిస్తున్న ముస్లిం సోదరులు



శివనామ స్మరణతో పూజిస్తున్న భక్తురాలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ప్రసాదం అందిస్తున్న దాతలు



మజ్జిగ అందిస్తున్న దాతలు



భక్తులకు చల్లని పానీయం అందిస్తున్న దాటలు



భక్తులకు ద్రాక్షలు పంచుతున్న దాతలు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 26**
మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా శివరాత్రి పురస్కరించుకొని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతూ శివనామ స్వరములతో కిటకిటలాడాయి. మంచిర్యాల జిల్లాలో అతిపెద్ద జాతర వేలాల జాతర ఈ జాతరకి ఇతర రాష్ట్ర ప్రజలు సైతం శివరాత్రి రోజు వస్తూ ఉంటారు. లక్షల మందితో దైవ క్షేత్రం శివనామ స్మరణలతో దద్దరిల్లుతుంది. లక్షపేటలోని శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో నియమని నిష్టంగా ఉపవాసాలతో శివ నామస్మరణలు చేస్తూ జాగారాలు నిర్వహిస్తారు. బెల్లంపల్లి శ్రీ బుగ్గ రాజా రాజేశ్వరి దేవస్థానంలో స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంచిర్యాలలోని స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్థానికంగా గోదావరి నది ప్రక్కన శివయ్య మహాప్రస్థానం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. చెన్నూరు స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అంగరాజు పల్లి లోని శ్రీ మల్లికార్జున స్వామి శివాలయంలో సతి సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రికి శివాలయాలకు వస్తున్న భక్తులకు దాతలు అన్నదానం, ద్రాక్షలు, చల్లనినీరు, మజ్జిగ, చల్లని పానీయాలు, అల్పాహారాలు భక్తులకు అందించి వారి ఆకలి సేద తీర్చుకున్నారు. బెల్లంపల్లి శ్రీ బుగ్గ రాజరాజేశ్వరి దేవస్థానంలో బెల్లంపల్లి స్థానికులు ముస్లిం సోదరులు అల్పాహారం 6 టన్నుల ఉప్మా భక్తులకు సమర్పించారు. శివరాత్రి పురస్కరించుకొని ముస్లింలు సేవ చేయడం భక్తులు ముస్లిం సోదరులను అభినందించారు.

## శివరాత్రి అంటే ఏమిటి ,?

మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణం జరిగినట్టుగా నమ్ముతారు. అలాగే ఇదే రోజున లింగోద్భవం జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. పరమశివుడు పురుషుడిని సూచిస్తే, పార్వతీ దేవి ప్రకృతిని సూచిస్తుంది. సృష్టికి మూలమైన శక్తి చైతన్యాల కలయికను మహాశివరాత్రి పర్వదినంగా సూచిస్తుంది.. మహా శివరాత్రి.. దేశంలోనే అతిపెద్ద పండుగ. శివరాత్రి సందర్భంగా భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉంటారు. మహా శివరాత్రి రోజు ఉపవాసం ఉండి రాత్రంతా జాగారం చేస్తారు. రాత్రంతా నిద్రపోకుండా శివనామ స్మరణతో గడుపుతారు. మొత్తం నాలుగు దశల్లో శివ పూజ చేస్తారు. ఇంట్లోనే శివలింగం ప్రతిష్టించి అభిషేకం చేసుకొని పూజ జరిపించుకోవచ్చు. లేదంటే శివాలయానికి వెళ్లి అభిషేకం చేయించుకోవచ్చు. రుద్రాభిషేకంలోనూ పాల్గొనవచ్చు. ఈ పవిత్రమైన రోజునే శివుడు లింగ రూపంలో దర్శనమిచ్చాడని చాలా మంది నమ్ముతారు. అంతేకాదు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కూడా ఇదే రోజున జరిగిందని పురాణాల్లో పేర్కొనబడింది. హిందూ పురాణాల ప్రకారం.. మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణం జరిగినట్టుగా నమ్ముతారు. అలాగే ఇదే రోజున లింగోద్భవం జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. పరమశివుడు పురుషుడిని సూచిస్తే, పార్వతీ దేవి ప్రకృతిని సూచిస్తుంది. సృష్టికి మూలమైన శక్తి చైతన్యాల కలయికను మహాశివరాత్రి పర్వదినంగా సూచిస్తుంది.దపురాణాల ప్రకారం ఓ రోజు ఈశ్వరుని భార్య పార్వతీదేవి శివరాత్రి గురించి శివుడిని అడగగా.. తనకు శివరాత్రి ఉత్సవాలంటే ఎంతో ఇష్టమనీ.. ఆ ఒక్క రోజు తనకు ఉపవాసంతో ఉండి, జాగరణ(నిద్రపోకుండా) ఉంటే చాలని చెబుతాడు. అదే విధంగా ఈరోజున పగలంతా ఎంతో నియమ నిష్ఠలతో ఉపవాసం ఉండి, రాత్రి సమయంలో శివలింగాన్ని పాలతో, పెరుగుతో, నెయ్యితో, తేనేతో అభిషేకం చేస్తే వారికి తన అనుగ్రహం తప్పక లభిస్తుందని చెబుతాడు.

# మహాప్రస్థానం దేశానికే ఆదర్శం

### మంచిర్యాల లో నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 26**
రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా ఒక మోడల్ పార్క్ లాగా నూతనంగా నిర్మించిన మహాప్రస్థానం దేశంలోని రాష్ట్రాలు ఈ మహా ప్రస్థానాన్ని ఆదర్శంగా తీసుకునేలా నిర్మించామన్నారు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. మహా శివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని నూతనంగా నిర్మించిన మహా



ప్రస్థానంలో ప్రారంభోత్సవం సందర్భంగా ఈరోజు ఉదయం నుంచే వేద పండితులతో నిర్వహించిన మహా రుద్రాభిషేకం, రుద్ర పారాయణ శివ అర్చనలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అయన సతీమణి మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు సురేఖ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలోనే ఎక్కడ లేని విదంగా జిల్లా కేంద్రంలోని గోదావరి నది సమీపంలో సుమారు 4 ఎకరాలలో ప్రభుత్వ సహకారంతో 11కోట్లతో స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పనులను కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేశామన్నారు. మంచిర్యాల పట్టణ ప్రజల ఎన్నో ఏళ్ళ నెరవేరిందాన్నారు. ఇప్పుడు నిర్మించిన మహా ప్రస్థానం చుడటానికి ఇతర రాష్ట్రాల నుంచి, ప్రజా ప్రతినిధులు, ఇంజనీర్లు వచ్చి చూస్తున్నారని, దీన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని దేశంలో ఇలాంటి మహా ప్రస్థానాలను నిర్మిస్తారని అన్నారు. ఈ మహాప్రస్తానం మహాశివరాత్రి రోజున ప్రారంభించుకోవడం చాలా అదృష్టం అన్నారు.



ఇందులో ఒకేసారి 8 మృతదేహాలను ఖననం చేయవచ్చు, మరో రెండు ఎలక్ట్రీకల్ బాడీ బర్నింగ్ పరికరాలను ఏర్పాటు, సోలార్ విధ్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. మృతల బంధువులు శేద తీర్చుకోవడం కోసం ప్రత్యేక గదులు, దుఃఖం, బాధతో ఉన్నవారిని మైమర్పించేలా పచ్చని మొక్కలు, గార్డెనింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గం అన్నివిధాలా రాష్ట్రము లోనే ఆభివృద్ధిలో మొదటి స్థానంలో ఉండేందు కృషి చేస్తున్నాము, నాకు సహకరిస్తున్న ప్రజలకు, అధికారుల కృతజ్ఞతలు తెలిపారు.

# శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

- నదీతీరాల్లో పుణ్యస్నానాలు..ఆలయాల్లో అభిషేకాలు



**నిజామాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**
జిల్లాలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం తెల్లవారు జామునుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. శివనామస్వరంతో ఆలయాలన్నీ మార్మోగాయి. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. బాసర తదితర ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. ఓం నమశ్శివాయా అనే మంత్రాక్షరితో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. భక్తులు ఓం నమశ్శివాయా అంటూ శివుడిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. భక్తులు ఉదయం నుంచే శివాలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆయా ఆలయాల్లో పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓం నమఃశివాయ నామ స్వరణతో భక్తులు శివయ్యను దర్శించుకున్నారు. నిజామాబాద్ జిల్లాలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. జిల్లాలోని నీలకంఠేశ్వరాలయం, శంభునిగుడి, బోధన్ ఏకచక్రేశ్వరాలయం, ఆర్మూర్ సిద్ధులగుట్ట ఆలయాలకు భక్తులు పోటెత్తారు.నీలకంటేశ్వరాలయం, శంభుని గుడి, భిక్కనూరు సిద్దిరామేశ్వర ఆలయం, నందిపేట్ పలుగుగుట్ట, బోధన్ చక్రేశ్వర శివాలయాల్లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. శివలింగానికి దండం పెట్టిన ఫోటోను కవిత షేర్ చేశారు. జిల్లాలోశివాలయాలు తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిట లాడాయి. అన్ని ఆలయాల్లో శివనామస్మరణ మార్మోగిపోతోంది. భక్తులు ప్రత్యేక పూజలు చేసి, శివలింగాలకు అభిషేకం చేస్తున్నారు. ఆలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, ఆలయ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో మహా శివరాత్రి సందర్భంగా చెన్నూరు, గూడెం, లక్షెట్టిపేట, మంచిర్యాల, వేలాల గోదావరి ఘాట్ల వద్ద వేలాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ధర్మపురి, బాసరలో గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల్లో దర్శనం చేసుకున్నారు. వేలాల మల్లిఖార్జునస్వామి ఆలయం, కత్తెరశాల మల్లన్న, బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాల్లో శివరాత్రి శోభ సంతరించుకుంది. బాసర, సోన్, బ్రహ్మపురి వద్ద గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. శైవ క్షేత్రాల్లో భక్తుల పూజలు కొనసాగుతున్నాయి. కదిలి పాపహరేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. కొమురం భీం జిల్లాలో మహాశివరాత్రి సందర్భంగా వాంకిడి శివకేశవ ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. ఈజ్ గాం శివమల్లన్న జాతరకు భక్తులు భారీగా తరలి వచ్చారు.

# శ్రీశైలంలో శివరాత్రి వేడుకుల్లో విషాదం

- నదీస్నానంలో ముగ్గురు గల్లంతు



**నంద్యాల,ఫిబ్రవరి26( వెలుతురు):**
శ్రీశైలంలో తీవ్ర విషాదం నెలకొంది. దర్శనానికి వెళ్లిన ముగ్గురు భక్తులు ప్రమాదానికి గురయ్యారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వేకువజాము నుంచే భక్తులు పెద్దఎత్తున పోటెత్తుతున్నారు. పుణ్యస్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలోనే ముగ్గురు స్నేహితులు దర్శనానికి వెళ్లారు. అనంతరం లింగాలగట్టు వద్ద స్నానాలు చేసేందుకు నీటిలోకి దిగారు. అయితే స్నానం చేస్తూ కొంచెం లోపలికి వెళ్లడంతో ఈత రాక ఒకరు మునిగిపోయారు. స్నేహితుడిని కాపాడేందుకు వెళ్లిన మిగతా ఇద్దరూ గల్లంతయ్యారు. ప్రమాదాన్ని గమనించిన తోటి భక్తులు సమాచారాన్ని వెంటనే స్థానిక అధికారులు అందించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు భక్తులను కాపాడేందుకు చర్యలు చేపట్టారు. గజఈతగాళ్లు రంగంలోకి దింపారు. నది మొత్తం జల్లెడపడుతూ గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, పండగ వేళ భక్తులకు ప్రమాదం జరగడంతో శ్రీశైలం ఆలయ పరిసరాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఉమ్మడి జిల్లాలో పోటెత్తిన భక్తులు

- వేయిస్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు



**వరంగల్,ఫిబ్రవరి26( వెలుతురు):**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని ఆలయాలకు శివరాత్రి శోభ సంతరించుకుంది. శైవక్షేత్రాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. శివరాత్రి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. కొన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలకు ఏర్పాట్లు చేశారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా సౌకర్యాలు చేశారు. హనుమకొండలోని వేయిస్తంభాలగుడి, కాజీపేట మడికొండలోని మెట్టుగుట్ట, వరంగల్లోని భద్రకాళి ఆలయం, కాశీబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయం భక్తులతో రద్దీగా మారింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్పలోని రామలింగేశ్వర క్షేత్రం, మహబూబాబాద్ జిల్లా కురవి వీరభద్రుడి సన్నిధి, భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని త్రివేణి సంగమ తీరం, కాళేశ్వర ముక్తీశ్వర సన్నిధానంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగుతున్నాయి.

# రాజాలింగం చుట్టూ రాజకీయాలు

**కరీంనగర్, ఫిబ్రవరి 26, ( వెలుతురు)**
రాష్ట్రంలో ఒక్క హత్య అనేక అనుమానాలకు తావిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ సీఎం కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారంటూ కోర్టును ఆశ్రయించిన రాజ లింగ మూర్తి.. నడిరోడ్డుపై అత్యంత కిరాతకంగా హత్యకు గురయ్యారు. అదే కేసీఆర్ పై పిటిషన్ వేయకపోతే.. ఈ వ్యక్తి హత్య ఇంతగా సంచలనం అయ్యేది కాదు. కానీ.. కీలకమైన కేసు వేసిన వ్యక్తి కావడం.. హత్య తర్వాత కేసును నీరు గార్చేందుకు పెద్ద తలలంతా ఏకం కావడం అనేక అనుమానాలకు కారణం అవుతుంది. రేణిగుట్ల కుటుంబాన్ని అడ్డుగా పెట్టుకుని అనేక శక్తులు ఏకమయ్యాయని భూపాలపల్లిలో గట్టిగానే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా సాక్షాదారాలను ధ్వంసం చేసి రెండు గంటల్లో క్లోజ్ చేసేలా ఉండాలని బహిరంగానే ఓ నేత మాట్లాడడంతో కేసులో పెద్దల ప్రమేయంపై అనుమానాలు బలపడుతున్నాయి. ఈ కేసులో ఓ సామాజిక వర్గం వారంతా కలిసి హత్యకు కుట్రలు చేశారా అనే విమర్శలూ బలపడుతున్నాయి. ఆ ప్రాంతంలోని అనేక భూముల రిజిస్ట్రేషన్లకు అడ్డుగా వస్తున్నాయనే కారణంగా.. అందరి కళ్లలో అనందం కోసమే ఈ పని చేశామంటూ వ్యాఖ్యానించడం సంచలనం రేపుతోంది. హత్య తర్వాతా నెమ్మదిగా ఒక్కో విషయం వెలుగులోకి వస్తున్నాయి. వాటిలో.. తొలుత 6 గుంటల భూమి కోసం హత్య జరిగిందని అంతా భావించారు. కానీ.. రోజుల గడుస్తున్న కొద్దీ.. ఈ హత్యకు 50 కోట్ల ప్రభుత్వ భూమి కారణం అనే వార్తలు సంచలనం రేపుతున్నాయి. దీంతో.. ఈ కేసును తవ్వేకొద్ది ఇంకా ఎన్ని భయంకర నిజాలు భయటపడనున్నాయో.? లోకల్ పోలీసులు కాకుండా ప్రత్యేక బృందాల ద్వారా దర్యాప్తు చేయించాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నాయి.ఈ కేసు విచారణ నిష్పక్షపాతంగా సాగితే తప్పా.. ఈ నిజాలు భయటపడే అవకాశాలే లేవని






అంటున్నారు. జిల్లా ఎస్పీ ఆఫీస్ ముందే కత్తులతో దాడి చేస్తే , స్ట్రీట్ లైట్స్ వెలగకుండా ఉంటాయా అని ప్రశ్నిస్తున్నారు. పైగా నిందితులు లొంగిపోయి.. 18 గంటలైన ఇప్పటి వరకు కత్తిని గుర్తించలేకపోవడాన్ని బట్టి గతంలో అధికారంలోని గట్టి నాయకుల హస్తం ఉందని అనుమానిస్తున్నారు. పోలీసులకు తెలిసే ఇదంతా జరిగిందనే అరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రతి హెడ్ క్వాటర్ ముందు గార్డ్ ఉంటారు. భూపాలపల్లి లాంటి మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతం అయిన ఎస్పీ ఆఫీస్ ముందు మాత్రం ఆ రోజు గార్డు ఎందుకు లేదని అనేక మంది ప్రశ్నిస్తున్నారు.భూపాలపల్లిలోని 106 ఎకరాల భూముల్ని అటవీ శాఖ అధికారులు సుప్రీం కోర్టు వరకు వెళ్లి కాపాడుకున్నారు. దాని విలువ రూ. 350 కోట్లుగా ఉంటుంది. కాగా.. ఈ భూమి పక్కన గ్యాబ్ ల్యాండ్ ( ఇరు గ్రామల మధ్య మిగులు భూమి) ఉండగా.. దానిని తమకే ఇవ్వాలంటూ ముత్యంరావు అనే భూస్వామి కుటుంబం లాబీయింగ్ చేస్తుంది. మంథనికి చెందిన వెంకట ముత్యం రావు కుటుంబానికి భూపాలపల్లి, జంగేడ్ ప్రాంతంలో 1400 ఎకరాల భూమి ఉండేది. సిలింగ్ లో ప్రభుత్వం ఆ భూములన్నింటినీ స్వాధీనం చేసుకుంది. అందులో భూపాల పల్లిలో 19 ఎకరాలను ప్రభుత్వం అధికంగా తీసుకుందని ఆ భూమి ప్రధాన రోడ్డుకు వచ్చేలా ఇవ్వాలని.. ముత్యంరావు వారసుడు గొనే వెంకట వంశీ కృష్ణ రావు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు.కొంపల్లి రెవెన్యూ పరిధిలోని ఫారెస్ట్ భూములకు, భూపాలపల్లిలోని సర్వే నెంబర్ 324 లోని భూములకు మధ్య భూమి కావడం. ఈ గ్యాబ్ ల్యాండ్ ప్రభుత్వానికి చెందాల్సింది చెందకుండా ప్రయివేట్ వారికి రిజిస్టర్ చేయడంపై రాజలింగ మూర్తి ఫైట్ చేశారు. ఫారెస్ట్ భూమిని ఎలా ఇస్తారని ఫారెస్ట్ అధికారులు అడ్డం తిరిగారు. దీని పైనే మృతుడు అధికారుల పైన కూడా పిర్యాదు చేశారు. ఇరు పార్టీల మధ్య కేసులు పెట్టుకున్నారు. రాజలింగం పైన రౌడీ షీట్ ఓపెన్ చేయించడంలో వంశీ కృష్ణ కేసులే కీలకంగా మారాయి. తాజాగా కాంగ్రెస్ సర్కార్ వచ్చిన తర్వాత మళ్లీ ఫైల్ లో కదలికలు వచ్చాయి. దీన్ని అడ్డుకునేందుకు రాజలింగం ఫైట్ కొనసాగించారు.ఇదే భూపాలపల్లిలో ధరణి వచ్చిన తర్వాత 800 ఎకరాలు ఓ ముస్లిం కుటుంబం పేరు మీద నమోదవుతుంది. ఇలా భూస్వాములు వారసత్వం అంటూ ప్రభుత్వం స్వాదీనం చేసుకున్న తర్వాత రాజకీయ నేతల అండదండలతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. భూపాలపల్లి, ములుగు జిల్లాలో ఈ దందా కామన్ గా మారిపోయింది. ఎవరైన ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఇక్కడ కామన్ అంటున్నారు. ఇప్పుడు ఏకంగా హత్యకు గురవ్వడంతో ఈ భాగోతాలన్ని భయటపడుతున్నాయి.

# వైసీపీ లో నెంబర్ 2 ఎవరు...


**విజయనగరం , ఫిబ్రవరి26, ( వెలుతురు)**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 ఎవరు? విజయసాయిరెడ్డి స్థానాన్ని భర్తీ చేసేది ఎవరు? పొలిటికల్ సర్కిల్లో ఇదే ఆసక్తికర చర్చ. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. ఇప్పటికీ అదే పరంపర కొనసాగుతోంది. రాజ్యసభ సభ్యులతో పాటు ఎమ్మెల్సీలు సైతం పదవులకు రాజీనామా చేశారు. పార్టీలో నెంబర్ 2 అంటూ గుర్తింపు పొందిన విజయసాయిరెడ్డి సైతం రాజీనామా చేశారు. ఏ రాజకీయ పార్టీలో చేరలేదు. వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు. అయితే విజయసాయిరెడ్డి తర్వాత ఆ స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పావులు కదిపిన నేత ఎవరు అంటే మాత్రం సమాధానం దొరకడం లేదు.వాస్తవానికి నెంబర్ 2 అంటూ విజయ సాయి రెడ్డితర్వాత చాలామంది ఉండేవారు. ముఖ్యంగా సజ్జల రామకృష్ణారెడ్డి ప్రముఖంగా వ్యవహరించేవారు. పార్టీతో పాటు ప్రభుత్వంలో చాలా యాక్టివ్ గా పని చేసేవారు. జగన్మోహన్ రెడ్డి సైతం ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు. ఒకానొక దశలో విజయసాయిరెడ్డిని సైడ్ చేసి నెంబర్ 2 స్థానాన్ని ఆక్రమించుకున్నారు సజ్జల రామకృష్ణారెడ్డి. అయితే ఎన్నికల ఫలితాల అనంతరం సజ్జల యాక్టివ్ తగ్గించారు. జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యమిస్తున్న మునుపటిలా



యాక్టివ్ గా లేరు. దీంతో నెంబర్ 2 స్థానం అనేది ఖాళీగా ఉండిపోయింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి సీనియర్ ఉన్న ఆయన కుమారుడు మిధున్ రెడ్డి ఢిల్లీ వ్యవహారాలు చూస్తున్నారు. కేవలం తెర వెనుక వ్యూహాలను మాత్రమే పెద్దిరెడ్డి రచించగలరు.అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 అంటే గుర్తుకొస్తున్నారు బొత్స సత్యనారాయణ. ఆయన మాజీ మంత్రి, ఆపై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో లీడ్ రోల్ పోషిస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల పార్టీ కోఆర్డినేటర్ గా ఉన్నారు. ఆపై విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అయ్యారు. క్యాబినెట్ హోదాతో సమానమైన శాసనమండలిలో విపక్ష నేతగా కొనసాగుతున్నారు. తరచూ మీడియా ముందుకు వస్తున్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. బొత్స సత్యనారాయణ తో సమకాలీకులైన నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. కానీ వారు ఎవరు ముందుకు రావడం లేదు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై దాడులతో పాటు కేసులు పెరుగుతున్నాయి. మరోవైపు జగన్మోహన్ రెడ్డి భద్రతపై కూటమి ప్రభుత్వం వివక్ష చూపుతోంది. దీనిపై తాజాగా గవర్నర్కు ఫిర్యాదు చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బృందం. దానికి సారధ్యం వహించారు బొత్స సత్యనారాయణ. మీడియా ముందుకు వచ్చి కూడా మాట్లాడారు. విశాఖలో ప్రత్యేక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. దీంతో పార్టీలో ఇప్పుడు నెంబర్ 2 పాత్రలో బొత్స సత్యనారాయణ ఉన్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డి సైతం బొత్సకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

# మళ్లీ దడ పుట్టిస్తున్న చైనా

**బీజింగ్ , ఫిబ్రవరి26, ( వెలుతురు)**
చైనా రూపొందించిన రోబో డాగ్, డ్రోన్ మధ్య పోరాట వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇప్పుడు చైనా సైన్యం చేసిన విన్యాసాలు దానికి మరింత ఊతం ఇచ్చాయి. గురువారం(ఫిబ్రవరి20) చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (PLA) న్యూక్లియర్, బయోలాజికల్ అండ్ కెమికల్ డిఫెన్స్ డ్రిల్‌లో లు, రోబోటిక్ డాగ్‌లను ప్రదర్శించారు. చైనా ఇప్పుడు ఇలాంటి రోబోటిక్ కుక్కలపై దృష్టి సారించింది. రక్షణ రంగంలో ముందుకు సాగడంతో పాటు సైన్యాన్ని బలోపేతం చేసే దిశగా దీనిని ఒక పెద్ద అడుగుగా అభివర్ణిస్తున్నారు.రోబోటిక్ డాగ్‌లు శత్రువులను ఎదుర్కోవడానికి వ్యూహాన్ని మెరుగుపరుస్తాయి. సైనికుల బలిదాన ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గత సంవత్సరం కూడా, చైనా తన సైన్యంలో భాగమైన రోబోటిక్ కుక్క లక్షణాలను పరిచయం చేసింది. అవి ఎలా పనిచేస్తాయో తెలుసా, చైనీయులకు ఎన్ని రకాల రోబోటిక్ కుక్కలు ఉన్నాయి, చైనా, కంబోడియా మధ్య ఉమ్మడి సైనిక విన్యాసాల వీడియో విడుదలైంది. రోబో డాగ్ సామర్థ్యాలను వీడియోలో చూపించారు. సరళంగా చెప్పాలంటే, శత్రువుల ఇళ్లలోకి ప్రవేశించి వారిపై దాడి చేయగల సైనికులకు ప్రత్యామ్నాయంగా రోబోట్ కుక్కలను తయారు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. నష్టం



జరిగితే తక్కువగా ఉంటుంది. చైనా ఇప్పుడు టెక్నాలజీ సహాయంతో తన సైన్యాన్ని బలోపేతం చేసుకుంటోంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మానవరహిత వైమానిక వాహనాలు, రోబోట్ కుక్కలు దీనికి ఉదాహరణలు.చైనా రోబో కుక్కలు నడవగలవు. పరుగెత్తవచ్చు. దూకవచ్చు, అడుగడుగునా అడుగులు వేయవచ్చు. అవసరమైనప్పుడు దూకవచ్చు కూడా. అవి అస్సాల్ట్ రైఫిళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తారు. చైనా సైన్యంలో రెండు రకాల రోబో కుక్కలు ఉన్నాయి. మొదటి కుక్క మరింత శక్తివంతమైనది. దీనికి అస్సాల్ట్ రైఫిల్ అమర్చారు. 50 కిలోల బరువున్న ఈ కుక్క తన లక్ష్యాన్ని ట్రాక్ చేస్తున్నప్పుడు తన దిశను కూడా మార్చుకుంటుంది. దాని లక్ష్యం దాని స్థానాన్ని మారుస్తుందని అనుకుందాం. అప్పుడు అది తన స్థానాన్ని మార్చుకుంటూనే తన లక్ష్యాన్ని గురి చూస్తుంది. రెండవ రోబో కుక్క బరువు 15 కిలోలు. దీనిని శత్రువుపై నిఘా పెట్టడానికి, కొన్ని నిర్దిష్ట విషయాలను గుర్తించడానికి ఉపయోగించవచ్చు.ఈ రోబోటిక్ కుక్కలను చైనీస్ స్టార్టప్ కంపెనీ యూనిట్రీ రోబోటిక్స్ అభివృద్ధి చేసిందని అనేక మీడియా నివేదికలలో పేర్కొన్నారు. అయితే, ఆ కంపెనీ దానిని చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి సరఫరా చేయడానికి నిరాకరించింది. ఈ రోబోటిక్ కుక్కలను ఎక్కడి నుండి తీసుకువస్తున్నారో చైనా సైన్యం కూడా స్పష్టం చేయలేదు.గత సంవత్సరం గోల్డెన్ డ్రాగన్ 2024 వ్యాయామంలో కూడా వీటిని ప్రదర్శించారు. ఈ సైనిక విన్యాసాలను చైనా, కంబోడియా సంయుక్తంగా 2024 మే 16 నుండి 30 వరకు నిర్వహించాయి. ఈ శిక్షణలో, చైనా సైన్యం తన బలాన్ని ప్రదర్శించింది. భూమిపై, ఆకాశంలో తన ఆధునిక ఆయుధాలను మోహరించింది. ఇప్పుడు మరోసారి చైనా రోబోటిక్ కుక్క వార్తల్లో నిలిచింది. గత నెలలో వైరల్ అయిన ఒక వీడియోలో, కుక్క డ్రోన్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తున్నట్లు కనిపించింది. ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

## ఉమ్మడి జిల్లాలో శివనామస్మరణం

- శైవాలయాలకు పోటెత్తిన భక్తులు

**నల్లగొండ,ఫిబ్రవరి26( వెలుతురు):**
యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో శివరాత్రి శోభ సంతరించుకుంది. శైవక్షుత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నల్లగొండ జిల్లాలోని శైవక్షేత్రాల్లో భక్తుల సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. చెర్వుగట్టు, పానగల్, వాడపల్లి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది.సూర్యాపేట జిల్లాలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పిల్లలమర్రి, నాగులపాటి అన్నారంలోని ప్రాచీన శివాలయాల్లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మేళ్లచెరువు శ్రీస్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. పిల్లలమర్రి, నాగులపాటి అన్నారం, మెళ్లచెర్వు శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయాల్లో తెల్లవారు జాము నుంచే భక్తులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శివనామస్మరణతో శివాలయాలు మార్మోగాయి. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము నుంచే శివాలయాల్లో భక్తులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. నల్గొండలోని పురాతన ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాలకు భక్తులు పోటెత్తారు. సూర్యాపేట పిల్లలమర్రి, మేళ్ల చెర్వు స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల ఆధ్యాత్మిక సందడి నెలకొంది. చెర్వుగట్టు పార్వతీజడల రామలింగేశ్వర స్వామి, వాడపల్లి ఆగస్తేశ్వర స్వామి



దేవాలయాలల్లో భక్తులు పూజలు నిర్వహించారు. గద్వాల జిల్లాలో మహాశివరాత్రి సందర్భంగా అలంపూర్ ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. కీసర గుట్టలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. స్వామివారిని దర్శించు కునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భద్రాద్రిలో మహాశివరాత్రిని పురస్కరించుకుని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. అన్నపురెడ్డిపల్లి, మోతె వీరభద్ర స్వామి, పాల్వంచ రామలింగేశ్వర ఆలయాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని శైవ క్షేత్రాలకు భక్తులతో పోటెత్తాయి. తీర్థాల సంగమేశ్వరాలయం, కూసుమంచి గణపేశ్వరాలయం, పెనుబల్లి నీలాద్రీశ్వరాలయం, బేతుపల్లి గౌతమేశ్వరాలయాల్లో భక్తుల రద్దీ కొనసా గుతోంది.

# అంతా తానై...

**విజయవాడ ఫిబ్రవరి 26, ( వెలుతురు)**


నారా లోకేష్ తెలుగుదేశం పార్టీలో కీలకంగా మారారు. గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వం విజయం సాధించడం వెనక కూడా లోకేష్ కృషి ఉంది. యువగళం పాదయాత్రతో రాష్ట్ర మంతటా పర్యటించడమే కాకుండా యువనేతలను అభ్యర్థులుగా ఎంపిక చేయడంలో కూడా లోకేష్ కీలక పాత్ర పోషించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లోకేష్ ముఖ్యమైన ఐటీ, విద్యాశాఖలను అడిగి మరీ తీసుకున్నారు. విద్యాశాఖ అన్ని శాఖల్లో ముఖ్యమైనది. ఎందుకంటే లక్షలాది మంది విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిరంతరం సర్కస్ చేయాల్సి ఉంటుంది. అతి కీలకమైన సున్నితమైన శాఖ కావడంతో ఈ శాఖను డీల్ చేయడం అంత ఆషామాషీ కాదు. అంతేకాకుండా బడ్జెట్ లో ఈ శాఖకు ఎక్కువ నిధులు కేటాయించాల్సి వస్తుంది. అనేక పథకాలు ఈ శాఖలతోనే ముడిపడి ఉన్నాయి. ప్రధానంగా తల్లికి వందనం పథకంతో పాటు ఫీజు రీఎంబర్స్ మెంట్, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఉపాధ్యాయుల బదిలీలు.. వేతనాలు సకాలంలో చెల్లించడం, వారి డిమాండ్లను నెరవేర్చడం అంటే సామాన్యమైన విషయం కాదు. ఈ శాఖలో నలిగిన వారు ఎవరైనా సరే మరోశాఖను దేనినైనా సులువుగా డీల్ చేయగలరన్నది ప్రభుత్వంలో ఎవరైనా అంగీకరించే విషయమే. అందుకే ఈ బడ్జెట్ లో తన శాఖకు సంబంధించిన నిధులను కేటాయింపు జరగడంలో లోకేష్ ముందుంటారని అందరూ చెబుతున్నారు. ఇప్పటికే తల్లికి వందనం ఆలస్యం కావడంతో ఇక ఈ బడ్జెట్ లో నిధుల కేటాయింపు జరిగి తీరుతుంది. పార్టీ కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యతను కూడా లోకేష్ తన భుజాలపైకి ఎత్తుకున్నారు. చంద్రబాబు అలా వచ్చి ఒకసారి వెళ్లి ప్రసంగించి వెళ్లడమే కానీ, ముఖ్యమైన నేతలతో సమావేశాలు, జిల్లాల్లో నేతల మధ్య నెలకొన్న విభేదాలను పరిష్కరించడం, నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడం వంటి వాటిలో లోకేష్ అన్ని రకాలుగా ఆలోచించి నిర్ణయం తీసుకుని చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తున్నారని తెలిసింది. ఇందుకోసం లోకేష్ ప్రత్యేకంగా ఒక టీంను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. టీమ్ అన్ని రకాలుగా సర్వేలు చేసిన తర్వాతే వారికి నామినేటెడ్ పోస్టులను కేటాయిస్తున్నారు. అసంతృప్తులు వస్తాయని తెలిసినా పార్టీకి ఉపయోగపడే నిర్ణయాలను తీసుకోవడం లోకేష్ కు సవాల్ గా మారింది. తాజాగా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలోనూ లోకేశ్ పాత్రను ఎవరూ కాదనలేరు. పార్టీ పరంగా కార్యకర్తలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా లోకేష్ పైనే ఉంది. చంద్రబాబు నాయుడు దృష్టికి కొన్ని వెళతాయి. మరికొన్ని వెళ్లవు. కానీ లోకేష్ టీంకి మాత్రం రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో ఏమి జరుగుతుందో ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. వచ్చే ఏ ఎన్నికల్లోనైనా కూటమిని గెలిపించే బాధ్యతను తాను తీసుకున్నారు. చంద్రబాబు కు కొంత వెసులుబాటు కల్పించి ఆయనను పరిపాలనపై దృష్టి పెట్టేందుకు లోకేష్ పార్టీ కార్యక్రమాలన్నీ అంతా తానే అయి చూస్తున్నారు. దీంతో పాటు ఉండవల్లిలోని నివాసంలో ప్రజాదర్బార్ పేరిట ప్రజలను కలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ వారి మన్ననలను పొందుతున్నారు. ఢిల్లీలో కూడా పనులు చక్కబెట్టేందుకు రెడీ అయ్యారు. ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నారని కొందరు విమర్శించినా లోకేష్ మాత్రం ఇప్పుడు టీడీపీలో నెంబర్ వన్ అని సీనియర్ నేతలే బహిరంగంగా చెబుతున్నారు.?

## ప్రకాశంలో ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**ఒంగోలు,ఫిబ్రవరి26( వెలుతురు):**

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలో తెల్లవారుజాము నుండే శైవాలయాలకు భక్తుల రద్దీ అధికంగా ఉంది. శివనామస్మరణలతో ఆలయాలు మార్మోగుతున్నాయి. ఒంగోలు సంతపేట సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన శివలింగాన్ని దర్శనం చేసుకునేందుకు భక్తులు బారులు తీరారు. త్రిపురాంతకం, భైరవకోన, మణికేశ్వరం, సోపిరాల, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

## ప్రజలకు చంద్రబాబు శుభాకాంక్షలు



**అమరావతి, ఫిబ్రవరి26 ( వెలుతురు):**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు. నిరాడంబరుడు, భోళాశంకరుడు, గరళకంఠుడు అని ఆ శివుడికి పేర్లు. ఇవన్నీ కూడా మన భారతీయుల గొప్ప లక్షణాలకు, ఉత్తమ సంస్కృతికి నిదర్శనాలు. భక్తిశ్రద్ధలతో శివరాత్రిని జరుపుకుంటున్న భక్తులందరికీ ఆ ఈశ్వర కటాక్షం కలగాలని కోరుకుంటున్నాను' అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్త జనం

- వేకువజాము నుంచే స్వామి దర్శనం
- వైవిధ్యమైన పూలతో మంటపాల అలంకరణ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి26( వెలుతురు):**

దక్షిణ కైలాసంగా.. వాయులింగ క్షేత్రంగా పూజలు అందుకుంటున్న శ్రీకాళహస్తిలోని శ్రీజ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభంగా సాగాయి. తెల్లవారుజామున 2.30గంటల నుంచే భక్తులు కాళ హస్తీశ్వరుని దర్శనం కోసం బారులు తీరారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని స్వామి వారికి ఏకాదశ అభిషేకాలు నిర్వహించారు. అభిషేక ప్రియుడైన మహా దేవుణ్ని దర్శించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ మండపాలను వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఇందుకోసం ప్రత్యేకంగా పండ్లు..పూలను తీసుకొచ్చి అలంకరింపజేశారు. విద్యుద్దీప కాంతులతో ఆలయ పరిసరాలన్నీ మిరుమిట్లు గొల్పుతున్నాయి. శివరాత్రి పర్వదినాన స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ..రథోత్సవం, కల్యాణోత్సవాల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు.

# ఆ రెండు పథకాలకు గ్రీన్ సిగ్నల్

**విజయవాడ, ఫిబ్రవరి 26 ( వెలుతురు)**

ఏపీ ప్రజలకు మంత్రి నారా లోకేష్ గుడ్ న్యూస్ చెప్పారు. ఏకంగా రెండు పథకాలను అమలు చేసే విషయంపై నారా లోకేష్ శాసనమండలిలో ప్రకటించడం విశేషం. ఎప్పుడెప్పుడా అంటూ ఏపీ ప్రజలు సూపర్ సిక్స్ పథకాల కోసం ఎదురుచూపులు చూస్తున్న సమయంలో, నారా లోకేష్ చేసిన ప్రకటన పెద్ద ఊరట నిచ్చిందని చెప్పవచ్చు. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని, వైసీపీ విమర్శలు గుప్పిస్తున్న తరుణంలో లోకేష్ ప్రకటనతో ఆ విమర్శలకు ఫుల్ స్టాప్ పడినట్లే. ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే హామీని గుప్పించి అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే దీపం పథకం 2.0 మినహాయించి మరే పథకం ప్రారంభం కాకపోవడంతో ప్రజలు సైతం ప్రభుత్వ ప్రకటనల కోసం ఎదురుచూపులు చూస్తున్న పరిస్థితి. అయితే ప్రభుత్వం ఏర్పడిన ఉంటేనే వరదలు రావడంతో, ప్రభుత్వ నష్టపోయిన రైతులను ఆదుకుంది. అంతేకాదు గ్రామీణ ప్రాంతాలలో రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి, గుంతలు లేని రాష్ట్రంగా గుర్తించబడేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది. ఓ దశలో సీఎం చంద్రబాబు సైతం గత ప్రభుత్వం చేసిన అరాచకంతో ప్రజలకు త్వరగా సూపర్ సిక్స్ పథకాలను అందించలేక పోతున్నామని నిట్టూర్చారు. అలాగే ఎట్టి పరిస్థితుల్లో తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ సైతం ఇచ్చారు. ఇటువంటి సమయంలో వైసీపీ, కాంగ్రెస్ పార్టీ లు సూపర్ సిక్స్ ఎక్కడ



అంటూ సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటం పెట్టే ప్రయత్నాలకు పూనుకున్నాయి. అందుకే శాసనమండలిలో మంత్రి నారా లోకేష్ సూపర్ సిక్స్ పథకాలపై మంగళవారం కీలక ప్రకటన చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15 వేలు అందించనున్నట్లు, అలాగే రైతన్నలకు అండగా నిలిచేందుకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి ఏడాదికి రూ. 20 వేలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైందంటూ లోకేష్ ప్రకటించారు. ఈ రెండు పథకాలను ఏప్రిల్, మే నెలలో ప్రారంభిస్తామని, అర్హత గల ప్రతి లబ్ధిదారునికి ప్రయోజనం చేకూరుస్తామన్నారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పాలన సాగిస్తుందని, ప్రజలకు మేలు చేకూర్చేందుకు ప్రభుత్వం వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని లోకేష్ అన్నారు. గత ప్రభుత్వం పింఛన్ నగదు పెంపుపై దోబూచులాడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట మేరకు పింఛన్ నగదును పెంచిందని లోకేష్ శాసనమండలిలో తెలిపారు. మొత్తం మీద ఏప్రిల్, మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు రాష్ట్రంలో అమలు కానున్నట్లు లోకేష్ ప్రకటనతో క్లారిటీ వచ్చింది. సూపర్ సిక్స్ లో ఈ పథకాలు అమలైతే, మూడు పథకాలు అమలులోకి వచ్చినట్లుగా భావించవచ్చు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో తల్లికి వందనం ప్రారంభం కానుండగా, ఆ సమయంలో పథకం అమలు కావడమే మంచిదిగా ప్రజలు భావిస్తున్నారు. అలాగే అన్నదాత సుఖీభవ స్కీమ్ కూడా ప్రారంభం కానున్నట్లు లోకేష్ చెప్పడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జీవీరెడ్డి బాటలో మరింత మంది...?



**విజయవాడ, ఫిబ్రవరి 26 ( వెలుతురు)**

టీడీపీ అధిష్టానంపై కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారా? ధిక్కార స్వరం వినిపించే సమయం కోసం ఎదురు చూపుల్లో ఉన్నారా? ఆ ప్రభావమే జీవీ రెడ్డి రాజీనామాతో బహిర్గతమైందా? వైసీపీ దారిలో టీడీపీ వెళ్తుందని కార్యకర్తల కామెంట్స్ వెనుక అసలు కారణం ఏమిటి? పాలన తప్ప కార్యకర్తలను పట్టించుకోవడం లేదన్న విమర్శలలో వాస్తవమెంతఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా జీవీ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. టీడీపీ అధికారంలో లేని సమయంలో వైసీపీ తన విమర్శలతో ముచ్చెమటలు పట్టించిన వారిలో జీవీ రెడ్డి ఒకరు. జీవీరెడ్డి లైన్ దాటకుండా విమర్శలు గుప్పిస్తారని, అదే ఆయనకు పార్టీలో సుస్థిర స్థానం కల్పించిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అందుకే సీఎం చంద్రబాబు కూడా జీవీరెడ్డికి ప్రాధాన్యత కల్పిస్తూ, ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా నియమింపజేశారు. అలా భాధ్యతలు స్వీకరించారో లేదో ఛైర్మన్ స్థాయిలో ఆయన పూర్తి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఈ దశలో ఎండీగా ఉన్న దినేష్ ఐఏఎస్ కు జీవీ రెడ్డికి విభేధాలు వచ్చాయని టాక్. అందుకే నిరంతరం ఏపీ ఫైబర్ నెట్ వార్తల్లో నిలుస్తూ వచ్చింది. ఆ విభేధాల కారణంగానే జీవీ రెడ్డి రాజీనామా చేశారన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ ఇక్కడ అందరికీ వస్తున్న ఏకైక డౌట్ ఒక్కటేనట. ఏపీ ఫైబర్ నెట్ లో వివాదం ఉంటే, చైర్మన్ పదవికి రాజీనామా చేయాలి. కానీ ఏకంగా టీడీపీ సభ్యత్వానికి కూడా జీవీ రాజీనామా చేయడమే సంచలనంగా మారింది. ఇదే టీడీపీకి పెద్ద మైనస్ అయిందని విశ్లేషకుల అభిప్రాయం. జీవీ రాజీనామా చేసిన వెంటనే వైసీపీ పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుందని అందరూ భావించారు. కానీ ఇక్కడ అంతా వ్యతిరేకంగా సాగింది. టీడీపీకి కరడుగట్టిన సైనికులు సోషల్ మీడియాలో మంచి పని చేశారు జీవీ రెడ్డి అన్నా అంటూ మారుమ్రోగించారు. అంతేకాదు టీడీపీకి వైసీపీ గతేనంటూ సీరియస్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ కామెంట్స్ వెనుక పెద్ద కారణమే ఉందట. రెడ్డి లాంటి నిజాయితీ పరుడైన నాయకుడికి పార్టీ అండగా ఉండలేదన్నది కార్యకర్తల మనోగతం. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు తీరున జీవీ రాజీనామాతో అధిష్టానం అలర్ట్ అయినా అప్పటికే జరిగే నష్టం జరిగిందని కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ఎండీ దినేష్ ను బదిలీ చేసినప్పటికీ, ఇదే పని ముందే చేసి ఉంటే జీవీ రాజీనామా ఉండదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక టీడీపీ అధిష్టానం కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, వైసీపీ దారిలో నడుస్తుందని పలువురు తెలుగు తమ్ముళ్లు బాహాటంగానే విమర్శిస్తున్నారుపార్టీ క్యాడర్ పట్టించుకోకనే వైసీపీకి 11 సీట్లు దక్కాయన్న విషయాన్ని జగన్ ఆలస్యంగా గుర్తించారని, అధికారంలో ఉన్న టీడీపీ మాత్రం నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని లేకుంటే పెను ప్రమాదమే పొంచి ఉందన్న టాక్ నడుస్తోంది. పాలన ఒక్కటే కాదు, పార్టీని కాపాడుకోవాలని టీడీపీ అధిష్టానానికి క్యాడర్ సూచిస్తోంది. జీవీ రాజీనామా పెద్ద మైనస్ గా పేర్కొంటున్న తెలుగు తమ్ముళ్లు, ఇప్పటికైనా అధిష్టానంపై సోషల్ మీడియా వేదికగా ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. మరి క్యాడర్ ను నచ్చజెప్పుకొనే ప్రయత్నాలు టీడీపీ అధిష్టానం చేస్తుందా? లేక సైలెంట్ గా జరిగే పరిణామాలను చూస్తూ ఉంటుందా అన్నది ముమ్ముందు తెలియాల్సి ఉంది.

# కుంకీ ఏనుగులు ఎప్పుడొస్తాయి...

**తిరుపతి, ఫిబ్రవరి 26 ( వెలుతురు)**

ఏపీలో ఏనుగుల దాడుల్ని నివారించేందుకు కర్ణాటక నుంచి శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల్ని తెచ్చేందుకు ఆ రాష్ట్రంతో ఒప్పందం చేసుకుని ఐదు నెలలు దాటింది. గత ఏడాది ఆగస్టు 8న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వయంగా బెంగుళూరు వెళ్లి కుంకీ ఏనుగుల కోసం సీఎం సిద్ధరామయ్యను అభ్యర్థించారు. ఆ తర్వాత కర్ణాటక అటవీ శాఖతో గత ఏడాది సెప్టెంబర్ 27న కుంకీ ఏనుగుల కోసం విజయవాడలో ఒప్పందం చేసుకున్నారు. కర్ణాటకలో శిక్షణ పొందిన ఏనుగులతో ఏపీకి చెందిన అటవీ సిబ్బంది శిక్షణ కూడా ఇప్పిస్తున్నట్టు ప్రచారం జరిగింది. ఐదు నెలలు గడిచినా కుంకీ ఏనుగుల జాడ మాత్రం లేదు. కర్ణాటక నుంచి 8 కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్ పంపేందుకు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య సెప్టెంబర్ 27న విజయవాడలో అవగాహన ఒప్పందం జరిగింది. దీంతో కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు వచ్చేస్తాయని అటవీ శాఖ చెప్పింది. దీంతో





చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాలతో పాటు ఉత్తరాంధ్రలతో తరచూ ఏనుగుల దాడులకు ముగింపు లభిస్తుందని భావించారు. కుంకీ ఏనుగుల కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చొరవ తీసుకోవడంతో వీలైనంత త్వరగా ఏనుగులు ఏపీకి వచ్చేస్తాయని భావించారు. అయితే అటవీ శాఖ నియమనిబంధనలు ఏనుగుల తరలింపుకు అడ్డంకిగా మారాయి. వన్య ప్రాణుల తరలింపు, వాటి సంరక్షణ విషయంలో ఉన్న నిబంధనలతో ఏపీకి కుంకీ ఏనుగుల తరలింపు ఆలస్యమైనట్టు తెలుస్తోందిఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, కడప జిల్లాలకు పొరుగు రాష్ట్రాలతో సరిహద్దులు ఉన్నాయి. చిత్తూరు జిల్లాకు తమిళనాడు, కర్ణాటక అటవీ ప్రాంతాల నుంచి వచ్చే ఏనుగులు తరచూ దాడులు చేస్తున్నాయి. ఇటు ఉత్తరాంధ్రలో ఒడిశా అటవీ ప్రాంతం నుంచి వచ్చే ఏనుగులు తరచూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. అటవీ ప్రాంతాలకు దగ్గర్లో ఉన్న గ్రామాల్లోని పంట పొలాలు, ఊళ్లపై ఏనుగుల మందలు తరచుగా దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ప్రాణ నష్టం జరుగుతోంది. గ్రామస్తులు కొన్ని సార్లు ఏనుగులు అదలించి, శబ్దాలు చేసి తరిమి కొడుతున్నా తరచూ గాయపడటమో, ప్రాణ నష్టమో తప్పడం లేదు. ఏనుగులు గుంపు, గుంపులుగా దాడులు చేస్తే భారీ నష్టం వాటిల్లుతోంది. ఏనుగులు మందలుగా పంటల్ని సర్వనాశనం చేస్తున్నాయి. కనిపించిన మనుషుల్ని తొక్కి చంపేస్తున్నాయి. ఏపీలోని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాల్లో ఈ పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తూ ఉన్నాయి. సాధారణంగా వీటిని ఎదుర్కోవడం, వాటిని అడవుల్లోకి తిప్పి పంపడం కష్టం. అదే శిక్షణ పొంన కుంకీలతో వాటిని కట్టడి చేయడం సులువుగా ఉంటుంది. వాటిలో సుశిక్షుతులైన మావటిలు జనావాసాల్లోకి వచ్చిన ఏనుగుల్ని వెనక్కి తరుముతారు. అడవుల్లో ఒంటరిగా తిరిగి మగ ఏనుగుల్ని బంధించి కుంకీ ఏనుగులుగా లొంగదీసుకుంటారు. ఏనుగుల మందల్ని అడవుల్లోకి తరమడంలో ఇవి సమర్ధంగా వ్యవహరిస్తాయి. ఒక్కోసారి వాటితో తలపడతాయి. బలంగా, వయసులో ఉన్న ఏనుగుల్ని పోరాటాల కోసం తయారు చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల కొరత ఉంది. ప్రస్తుతం ఏపీలో జయంత్, వినాయక్ అనే రెండు కుంకీలు ఉన్నాయి. అయితే అవి వయసు పైబడ్డాయి. చిత్తూరు జిల్లా కౌండిన్య అడవుల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ననియాల సంరక్షణ కేంద్రంలో ఈ రెండు ఉన్నాయి. ప్రస్తుతం ఎక్కడకు పడితే అక్కడకు తరలించేందుకు అనువుగా లేవు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ ఏనుగులు దాడి జరిగినా వీటినే తీసుకు వెళ్లేవారు. వృద్ధాప్యంలో ఉన్న ఏనుగులతో మందలపై యుద్ధాలకు వెళ్లడం సాధ్యం కాకపోవడంతో కర్ణాటకతో ఒప్పందం చేసుకున్నారు. కర్ణాటకతో చేసుకున్న ఒప్పందం మేరకు ఏపీకి 8 కుంకీ ఏనుగులు రావాల్సి ఉంది. అయితే సాంకేతిక కారణాలతో వీటి రాక ఆలస్యమైనట్టు అటవీ శాఖ చెబుతోంది. ప్రస్తుతం కర్ణాటక అటవీ శాఖ మంత్రి వద్ద కుంకీల బదలాయింపు ఫైల్ పెండింగ్‌లో ఉంది. అక్కడ నుంచి కర్ణాటక సీఎం అమోదం లభించాల్సి ఉంటుంది. తొలి విడతలో మార్చిలోగా నాలుగు కుంకీ ఏనుగులు ఏపీకి వస్తాయని చెబుతున్నారు. మరోవైపు కర్ణాటక నుంచి వచ్చే ఏనుగుల కోసం మావటిలకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. కొత్త ఏనుగులను అదుపులో ఉంచేందుకు మావటిలను సిద్ధం చేస్తున్నారు. కుంకీల అవసరం, వాటి దాడుల నేపథ్యంలో ఏపీలోనే శాశ్వతంగా కుంకీల తయారీ చేపట్టాలని డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ భావిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా అటవీ శాఖ సన్నద్ధం అవుతోంది.

# ఉమ్మడి మెదక్ జిల్లాలో శివరాత్రి మహోత్సవాలు

## ఏడుపాయల వనదర్గ ఆలయానికి పోటెత్తిన భక్తులు

**మెదక్,ఫిబ్రవరి26( వెలుతురు):**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. సిద్ధిపేటలోని శైవ క్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. లింగోద్భవ సమయాన స్వామి వారికి ఆలయ అర్చకులు... మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. అర్ధరాత్రి సమయాన ఆలయ తోటబావి వద్ద పంచవర్ణాలతో 42 వరుసలతో ఆలయ ఒగ్గు పూజరులచే పెద్ద పట్నం నిర్వహణ జరుగనుంది. పెద్దపట్నం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సుమారు 300 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. అటు సంగారెడ్డి జిల్లా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఝరాసంగం కేతకి సంగమేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన ఆలయానికి తెలుగు రాష్ట్రలతో పాటు కర్ణాటక మహారాష్ట్ర భక్తులు తెల్లవారుజాము నుంచి భారీగా తరలివస్తున్నారు. తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన వందేళ్ల చరిత్ర గల ఏడుపాయల వనదుర్గామాత దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో జాతర ఘనంగా ప్రారంభమైంది. మేడారం తర్వాత అతిపెద్ద జాతరగా ఏడుపాయల జాతర ప్రసిద్ధి చెందింది.



మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అక్కడి మంజీరా నదిలో పుణ్యస్నానమాచరించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. జాతరలో భాగంగా ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టువస్త్రాలు సమర్పించారు. మూడు రోజుల పాటు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జాతర విజయవంతం చేయాలని కోరారు. సంగారెడ్డి జిల్లాలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శివనామస్మరణతో శైవ క్షేత్రాలు మార్మోగుతున్నాయి. ఉదయం నుంచే భక్తులు శైవక్షేత్రాలకు తరలివెళ్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే ఆ మహాదేవున్ని తనివితీరా దర్శించుకున్నారు. జిల్లాలో ప్రముఖ ఆలయమైన కేతకీ సంగమేశ్వరా లయంలో భక్తుల రద్దీ పెరిగింది.

# త్వరలో తెలుగులో ఛావా

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం ఛావా. ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లు నమోదు చేస్తుంది. ఇప్పటికే రూ.370 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.400 కోట్ల మార్క్‌కి దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా ఒక హిందీలోనే విడుదల కావడంతో వేరే భాషలో చూద్దామనుకున్న ప్రేక్షకులకు నిరాశ ఎదురైన విషయం తెలిసిందే. మరోవైపు ఈ సినిమాను తెలుగు వెర్షన్‌లో విడుదల చేయాలని కూడా పెద్ద ఎత్తున్న డిమాండ్ వచ్చింది. దీంతో చిత్రయూనిట్ దిగివచ్చి తెలుగులో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రముఖ టాలీవుడ్ బ్యానర్ గీతా ఆర్ట్స్ ఈ సినిమాను మార్చి 07న తెలుగులో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా తెలుగు వెర్షన్‌కి డబ్బింగ్ పనులు జరుగుతుండగా.. త్వరలోనే మూవీ నుంచి అధికారిక ప్రకటన వెల్లడించనున్నట్లు సమాచారం. ఈ సినిమాలో విక్కీ కౌశల్ పాత్రకి తెలుగు అగ్ర హీరోతో డబ్బింగ్ చెప్పిస్తున్నట్లు సమాచారం.




# విడాకులపై స్పందించిన పినిశెట్టి



తమిళ నటుడు ఆది పినిశెట్టి విడాకులు తీసుకోబోతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. పెళ్ళైన మూడేండ్లకే తన భార్య నటి నిక్కీ గల్రానీతో విడిపోతున్నట్లు వార్తలు వైరల్ అయ్యాయి. తాజాగా ఈ వార్తలపై స్పందించాడు ఆది పినిశెట్టి. నటుడు ఆది పినిశెట్టి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఒక విచిత్రం, గుండెల్లో గోదారి సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నాడు. సరైనోడు, నిన్ను కోరి, రంగస్థలం సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. ప్రస్తుతం శబ్దం. సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. వైశాలీ సినిమా దర్శకుడు అరివళగన్ ఈ సినిమా దర్శకత్వం వహిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. అయితే రీసెంట్‌గా అతడిపై విడాకుల వార్తలపై ఆది స్పందించాడు. నిక్కీ గల్రానీతో నేను విడాకులు తీసుకుంటున్నట్లు వచ్చిన వార్తలు చూసి చాలా బాధపడ్డాను. పెళ్లి కాకముందు నిక్కీ నాకు మంచి స్నేహితురాలు. నా ఫ్యామిలీతో కూడా బాగా కలిసిపోయింది. ఇంట్లో వాళ్లకి కూడా నిక్కీ బాగా నచ్చడంతో తనతో ఉంటే సంతోషంగా ఉంటాను అనిపించింది. దీంతో ఇంట్లో చెప్పి పెద్దల అంగీకారంతో మేము పెళ్లి చేసుకున్నాం. ప్రస్తుతం సంతోషంగా జీవిస్తున్నాం. అయితే మేమిద్దరం విడిపోతున్నామని పలు యూట్యూబ్ ఛానల్స్‌లో కథనాలు వచ్చాయి. అవి చూసి చాలా కోపం వచ్చింది. ఇలాంటి యూట్యూబ్ ఛానల్స్ వ్యూస్, క్లిక్స్ కోసం ఎంతకైనా తెగిస్తారని పట్టించుకోవడం మానేశాను అంటూ ఆది వెల్లడించాడు.

# ఆయన పక్కన లేకపోతే కష్టంగా ఉంది

## - రకుల్

అతి తక్కువ సమయంలో టాలీవుడ్ అగ్ర కథానాయికగా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్, స్టార్ హీరోలు అందరితోనూ ఆమె యాక్ట్ చేసింది. జాకీ భగ్నానీతో పెళ్లి తర్వాత పూర్తిగా ముంబై మకాం మార్చేసింది. గతేడాది ఫిబ్రవరి 21న జాకీతో ఆమె పెళ్లి జరిగింది. ప్రేమ వివాహంతో ఒకటైన ఈ జంట ఇటీవలే తమ మొదటి వివాహ వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకున్నారు. అయితే షూటింగ్ సమయంలో తన భర్తను చాలా మిస్ అవుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ సమయంలో మా ఆయనను బాగా మిస్ అవుతున్నట్టు అనిపిస్తుంటుంది. అయన పక్కన లేకపోతే చాలా కష్టంగా ఉంది. ఆ సమయంలో అతనికి దూరంగా ఉన్నాను అనే ఫీల్‌ను పోగొట్టుకోవడానికి ఆయన స్వెట్ షర్ట్‌ను ధరిస్తున్నాను” అంటూ చెప్పుకొచ్చింది. ఓ సెల్ఫీ ఫొటోను పంచుకుంది రకుల్. అందులో ఆమె ‘జేబీ’ అనే పేరుతో భర్త పేరును సూచించే హుడి  ధరించి ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఇటీవల మేరే హస్బెండ్ కే బీవీ’ సినిమాతో బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకొచ్చింది రకుల్. తదుపరి ఆమె చేతిలో ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాలున్నాయి. తెలుగులో అయితే ఆమె సైన్ చేసిన సినిమా ఒకటీ లేదు.



# యాక్టింగే తన ఫస్ట్ లవ్

## - సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. అయితే, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు లాంగ్ బ్రేక్ ఇచ్చింది. ఇంతలోనే తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించడం.. తన మాజీ భర్త రెండో పెళ్లి చేసుకోవడం సామ్‌ను తీవ్రంగా బాధించాయి. వీటన్నింటి నుంచి తేరుకుని ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారింది. వరుణ్ ధావన్‌తో కలిసి ‘సిటాడెల్ : హనీ బన్నీ’ వెబ్‌సిరీస్‌లో మెరిసిన సమంత.. ప్రస్తుతం రాజ్ అండ్ డీకే తెరకెక్కిస్తున్న వెబ్ సిరీస్ ‘రక్త్ బ్రహ్మాండ్’ షూట్‌లో జాయిన్ అయింది. ఈ నేపథ్యంలో కొంతకాలం విరామం తర్వాత మళ్లీ సినిమాల్లోకి రావడం పట్ల సమంత స్పందించారు. ఇకపై విరామం తీసుకోనని ప్రకటించారు. యాక్టింగ్ తన ఫస్ట్ లవ్ అని పేర్కొన్నారు. ‘సినిమాలు నా మొదటి ప్రేమ. నేను ఇకపై నటనకు విరామం తీసుకోను. ఇప్పటికే చాలా గ్యాప్ ఇచ్చాను. తిరిగి మీ సామ్ మీ ముందుకు వరుస చిత్రాలతో వస్తుంది’ అని ప్రకటించింది. ప్రస్తుతం ‘రక్త్ బ్రహ్మాండ్’ పూర్తి చేసే పనిలో ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత మరో చిత్రం కూడా రెండు నెలల్లో సెట్స్ మీదకు వెళ్తుందని పేర్కొంది. కాగా, విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.



# ప్రభాస్ ప్రశాంత్ వర్మ కాంబోలో పాన్ ఇండియా సినిమా



హనుమాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ ప్రస్తుతం ‘జై హనుమాన్’ సినిమాను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఇదే కాకుండా నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞతో ఒక సినిమా.. అలాగే ఇండియన్ ఫస్ట్ సూపర్ వుమెన్ ప్రాజెక్ట్ మహాకాళి అనే ప్రాజెక్ట్‌లను చేయబోతున్నాడు ప్రశాంత్ వర్మ. అయితే ఈ మూడు సినిమాలు కాకుండా తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి తాజాగా మరో సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ వర్మ ఒక సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రానుండగా.. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి స్క్రిప్ట్ సనులు జరుగుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ ప్రాజెక్ట్ కోసం త్వరలోనే ప్రభాస్ లుక్ టెస్ట్‌లో పాల్గొనున్నారని సమాచారం. ఇక ఈ సినిమాను కన్నడ టాప్ బ్యానర్ హొంబలే ఫిలిమ్స్ నిర్మించబోతున్నట్లు టాక్. మైథలాజికల్ మూవీగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# మన్నత్‌ను వీడబోతున్న షారుఖ్‌ఖాన్

## రూ.24 లక్షలు చెల్లించి అద్దె ఇంటిలోకి...



బాలీవుడ్ బాద్‌షా, నటుడు షారుఖ్ ఖాన్ తన ఇంటి (మన్నత్)ని వీడబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఇందుకు సంబంధించిన వార్తలు వైరల్‌గా మారాయి. షారుఖ్ ఇల్లు మన్నత్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముంబైలో ఉన్న మోస్ట్ టూరిస్ట్ ప్లేస్‌లలో ఇది కూడా ఒకటి. షారుఖ్‌ని చూద్దామని వచ్చి అతడు కలవకపోయిన అతడి ఇంటిముందు ఫొటో దిగి వెళతారు అభిమానులు. ఇక షారుఖ్ కూడా తన బర్త్‌డే జరుపుకున్న ప్రతిసారి ఈ ఇంటి బాల్కనీ మీదకి వచ్చి అభిమానులకు ధన్యవాదాలు చెబుతాడు. అయితే తాజా సమాచారం ప్రకారం షారుఖ్ మన్నత్‌ని వీడబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ భవనం లోపల రెనోవేషన్ పనులు జరుగబోతున్నట్లు సమాచారం. అందుకే షారుక్ మన్నత్‌ని వదిలి అద్దె అపార్ట్‌మెంట్‌లోకి వెళుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ముంబయిలోని పాలి హిల్ ప్రదేశంలో ఉన్న ‘పూజా కాసా’ అనే భవనంలో రెండు డూప్లెక్స్ అపార్ట్‌మెంట్‌లను షారుఖ్ అద్దెకి తీసుకున్నారని వార్తలు బయటకు వచ్చాయి. ఇక ఈ రెండు ఆపార్ట్‌మెంట్‌లకు కలిపి ఏడాదికి దాదాపు రూ.2.9 కోట్లు షారుఖ్ అద్దె చెల్లించనున్నట్లు సమాచారం. మరోవైపు షారుఖ్ కంపెనీ రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇప్పటికే నెలకు రూ.24 లక్షలు అద్దె చెల్లించినట్లు రిపోర్ట్స్ బయటకు వచ్చాయి.

# ఉపాసన తల్లిదండ్రుల పెళ్లి వార్షికోత్సవంలో ఉపాసన, రామ్‌చరణ్ సందడి



టాలీవుడ్ స్టార్ నటుడు రామ్‌చరణ్ సతీమణి, మెగా కోడలు ఉపాసన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. ఫ్యామిలీకి సంబంధించిన విశేషాలను ఎప్పటికప్పుడు పంచుకుంటూ ఉంటుంది. తాజాగా తన తల్లిదండ్రుల వివాహ వార్షికోత్సవ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన క్యూట్ వీడియో ఇన్‌స్టా వేదికగా ఉప్సీ షేర్ చేసింది. ఉపాసన తల్లిదండ్రులు శోభన, అనిల్ కామినేని వివాహ వార్షికోత్సవ వేడుకలను కుటుంబ సభ్యులు గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. దుబాయ్ బీచ్‌లో కుటుంబం అంతా కలిసి సందడి చేశారు. ఈ వేడుకల్లో ఉపాసన, రామ్ చరణ్‌తోపాటు వారి ముద్దుల కుమార్తె క్లీంకార ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇందుకు సంబంధించిన క్యూట్ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు ఉప్సీ తల్లిదండ్రులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక క్లీంకార పుట్టి ఈ జూన్ 20వ తేదీకి రెండేళ్లు పూర్తి కానున్న విషయం తెలిసిందే.

# ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

- మొత్తం 18,180 మందికి రూ. 6వేల చొప్పున జమ




**హైదరాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**

తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ. 39.74 కోట్లు జమ అయ్యాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ. 50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్‌కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది.

# గరళకంఠుడి కృప అందరిపై ఉండాలి

- రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**

రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు గరళకంఠుని దీవెనలు ఉండాలని ప్రార్థించారు. పవిత్ర శివరాత్రి సందర్భంగా శివ భక్తులు ఉపవాస దీక్షను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించడం హిందూ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకుందని కేసీఆర్ అన్నారు. దేశ వ్యాప్తంగా శివాలయాలు, భక్తుల శివనామస్మరణతో మారుమోగుతాయని అన్నారు. గరళాన్ని తన కంఠంలో దాసుకుని ముల్లోకాలను కాపాడుతున్న ఆ ఉమా శంకరుని కరుణాకటాక్షాలు తెలంగాణ ప్రజలకుండాలని ఆకాంక్షించారు. సుఖ శాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని కేసీఆర్ ఆ మహాశివున్ని ప్రార్థించారు.

# స్టాలిన్‌కు కేటీఆర్ మద్దతు

**హైదరాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**

నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమర్థించారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమర్థించారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ భారత దేశానికి అన్యాయం జరుగుతుందన్న వ్యాఖ్యలకు మద్దతిచ్చారు. దేశానికి అత్యవసరమైనప్పుడు కుటుంబ్ర నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించడం తగదని అన్నారు. దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల పాత్రను పరిగణనలోకి తీసుకోకుండా నియోజకవర్గాల పునర్విభజన చేయడం ప్రజాస్వామ్య, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిజంగానే నియోజకవర్గాల పునర్విభన చేయాలని భావిస్తే.. అది దేశానికి అందించే ఆర్థిక సహకారం వాటా ఆధారంగా ఉండాలని ప్రతిపాదించారు. దేశ నిర్మాణానికి తెలంగాణతో సహా దక్షిణాది రాష్ట్రాలు చేస్తున్న కృషిని ఎవరూ విస్మరించలేరని అన్నారు. దేశ జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.8 శాతం మాత్రమే ఉందని.. కానీ దేశ జీడీపీలో మాత్రం 5.2 శాతం కంటే ఎక్కువ వాటా అందిస్తోందని పేర్కొన్నారు.





# శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన

## సాయంత్రం 7 గంటలకు వెళ్లాల్సిన విమానం 10:30 వెళ్లిన వైనం

**హైదరాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**

శంషాబాద్ విమానాశ్రయంలో సరైన సమయానికి గమ్యస్థానాలకు చేర్చాల్సిన విమానాలు ఇలా ఆలస్యం అవడం పట్ల ప్యాసింజర్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా.. మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ప్రయాగ్‌రాజ్ వెళ్ళేన స్పైస్‌జెట్ విమానం ఆలస్యం అవడమే ఇందుకు కారణం. స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో మూడు గంటలుగా విమానం కోసం ప్రయాణికులు ఎదురుచూపులు చూస్తున్న పరిస్థితి. మూడు గంటలు అవుతున్నప్పటికీ విమానం ఇంకా బయలుదేరకపోవడంపై ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ముఖ్యంగా ప్రయాగ్‌రాజ్ వెళ్లాల్సిన ప్రయాణికులు విమానం ఆలస్యంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్పైస్ జెట్‌లో సాంకేతిలోపం తలెత్తిన నేపథ్యంలో ఎయిర్‌పోర్టు సిబ్బంది ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంపై ప్రయాగ్రాజ్ వెళ్లే ప్రయాణికులు మండిపడుతున్నారు. కాగా.. ఇదే నెలలోనే ప్రయాగ్‌రాజ్ వెళ్లాల్సిన స్పైస్ జెట్ విమానం ఐదున్నర గంటల పాటు ఆలస్యంగా నడిచిన విషయం తెలిసిందే. ఈనెల 7న హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రయాగ్‌రాజ్ వెళ్లాల్సిన విమానం ఆలస్యం అవడంతో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ఉదయం 10:30 గంటలకు బయలుదేరాల్సిన దాదాపు ఐదున్నర గంటలు ఆలస్యమైంది. ఐదు గంటల పాటు విమానాశ్రయంలో ప్రయాణికులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.




ప్రయాణికుల్లో హీరో విజయదేవరకొండతో పలువరు సినీ ప్రముఖులు ఉన్నారు. అలాగే ఇద్దరు ఐఏఎస్‌లు, ఎనిమిది మంది ఐపీఎస్ అధికారులు కూడా ఉన్నారు. అయితే కనీస సమాచారం ఇవ్వకుండా గంటల తరబడి వెయిట్ చేయించడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు రోజు కూడా టేకాఫ్ తీసుకునేందుకు రన్‌వే వెళ్లిన విమానం ఇంజిన్ మొరాయించడంతో నిలిచిపోయింది. గుహవాటి వెళ్లాల్సిన ఇండియర్ ఎయిర్‌లైన్స్ విమానం రన్‌వే పైకి వచ్చి టేకాఫ్ అవుతున్న సమయంలో ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీన్ని గమనించిన పైలెట్ వెంటనే ఏటీసీ అధికారులు సమాచారం ఇచ్చారు. వెంటనే ఇంజనీరింగ్ నిపుణులు అక్కడకు చేరుకుని దాదాపు గంట పాటు శ్రమించి లోపాన్ని సరిచేశారు. ఆ తరువాత విమానం గుహవాటికి బయలుదేరి వెళ్లింది. అయితే రన్‌వేకు పైకి వెళ్లిన విమానం తిరిగి పార్కింగ్ బే వైపు రావడంతో ప్రయాణికులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. అయితే తిరిగి గంటన్నర ఆలస్యంగా విమానం బయలుదేరడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# వేములవాడలో అభివృద్ధి పనులు కొనసాగించాలి

- ప్రభుత్వాలు మారినా పనులు ఆగొద్దు
- వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

**వేములవాడ,ఫిబ్రవరి26( వెలుతురు):**

అభివృద్ధి పనుల విషయాల్లో రాజకీయాలు చేయొద్దని, ప్రభుత్వాలు మారినా అభివృద్ధి పనులు ఆపొద్దని ఎమ్మెల్సీ కవిత సూచించారు. ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలైన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కొనసాగాలని అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణకు కొంగుబంగారం లాంటి రాజరాజేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వేములవాడ అభివృద్ధికి కేసీఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు



వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం కేసీఆర్ రూ. 250 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అయితే, ప్రభుత్వాలు మారినంత మాత్రాన అభివృద్ధి ఆగవద్దని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో గుడి చెరువు వద్ద 30 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆలయానికి అందించిందని, ప్రస్తుతం అక్కడ అభివృద్ధి జరగడం లేదని స్థానికులు చెబుతున్నారని, కాబట్టి అక్కడ అభివృద్ధి పనులను కొనసాగించి త్వరగా పూర్తిచేయాలన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరు పొందిందని, చేనేత కార్మికుల కోసం నాడు మంత్రిగా కేటీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం లేదని, తద్వారా సిరిసిల్ల మళ్లీ ఉరిసిల్లగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, అన్ని నియోజకవర్గాలను ప్రభుత్వం సమానంగా చూడాలని సూచన చేశారు. సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ వేధింపులు ఎక్కువయ్యాయని, కేటీఆర్ ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్‌ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఇంత భేదభావం అక్కరలేదని, తక్షణమే ఇట్లాంటి కక్షపూరిత వ్యవహారాలను విరమించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

# దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం

- జ్యోతిర్లింగ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
- ఉజ్జయినిలో సిఎం మోహన్ యాదవ్ దంపతుల పూజలు
- గోరఖ్‌పూర్‌లో యోగి ఆదిత్యానాథ్ ప్రత్యేక పూజలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26( వెలుతురు):**

దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు మహా వేడుకగా జరుపుకున్నారు. దేశంలోని అన్ని శైవాలయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజాము నుంచే ప్రధాన ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వారణాసి, ఉజ్జయిని, సోమ్‌నాథ్ వంటి ప్రధాన శైవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోరక్‌పూర్‌లో సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు చేశారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దంపతులు ఉజ్జయినిలోని మహాకాలేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజులు, అభిషేకాలు చేశారు. ఆ ఆలయంలో ఇవాళ తెల్లవారుజామున భస్మహారతి నిర్వహించారు. ఆ తర్వాత మహాకాలుడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వారణాసిలోని కాశీ విశ్వనాథుడికి ఇవాళ ఉదయం ప్రత్యేక హారతి ఇచ్చారు. కాశీలో వేల సంఖ్యలో భక్తులు విశ్వనాథుడి దర్శనం కోసం ఎదురుచూస్తున్నారు. సుమారు అయిదు కిలోమీటర్ల మేర అక్కడ భక్తులు క్యూ కట్టనట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద భక్తులు పవిత్ర స్నానాలు చేశారు. ఢిల్లీలోని గౌరీశంకర్ ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. హరిద్వార్‌లోని ధాకేశ్వర్ మహాదేవ్ ఆలయం వద్ద భక్తులు భారీ క్యూలైన్ కట్టారు. మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో త్రినేత్రుడి దర్శనం చేసుకుంటున్నారు.



మహాశివరాత్రి సందర్భంగా భక్తులు లక్షల సంఖ్యలో హాజరయ్యారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో ఉన్న జ్యోతిర్లింగ క్షేత్రమైన బాబా బైద్యనాథ్ ఆలయంలో కూడా భక్తులు కిటకిటలాడిపోయారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న అలువ మహాదేవ్ ఆలయానికి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గుజారాత్ లోని సోమ్‌నాథ్ ఆలయంలో వేకువజాము నుంచే అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. రామేశ్వరంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సముద్రస్నానాలు ఆచరించి శివుడి దర్శనం చేసుకున్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న శివాలయాల్లో వేకువ జామునుంచే భక్తుల రద్దీ పెరిగింది. శ్రీకాళహస్తిలోని శివాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో ఆలయ దర్శనం కోసం వస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెల్లవారుజామున హనుమకొండ లోని వెయ్యి స్తంభాల గుడిలో పూజలు నిర్వహించారు. గ్వాలియర్‌లో ఉన్న అచలేశ్వర్ ఆలయంలో కూడా భక్తులు పెద్దగా ఎత్తున దర్శనాలు చేసుకున్నారు. ఏపీలోని శ్రీశైలంలో కూడా భారీగా పూజలు నిర్వహించారు.

## విజయవాడ ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ

**విజయవాడ,ఫిబ్రవరి26( వెలుతురు):**

మహాశివరాత్రి సందర్భంగా పలు శైవక్షేత్రాలు శివ భక్తులతో పోటెత్తాయి. తెల్లవారుజాము నుంచే భక్తులతో శివాలయాలు కిటకిటలాడుతున్నాయి. ఇంద్రకీలాద్రిపై శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనకదుర్గమ్మవారి సమీపంలోని భవాని జల శివాలయంలో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే కృష్ణా నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. యనమలకుదురు శివాలయంలో తెల్లవారుజాము నుంచి గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. మహాశివరాత్రి సందర్భంగా యనమలకుదురు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. గ్రామంలోకి ద్విచక్ర వాహనాలు మినహా ఎటువంటి వాహనాలను పోలీసులు అనుమతించడం లేదు. ఇంద్రకీలాద్రిపై భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం, వన్ టౌన్ పాత శివాలయంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## తెలుగుప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, హరీశ్‌రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**

తెలుగు ప్రజలందరికీ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ పరమశివుని ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. మహాశివరాత్రి సందర్భంగా సిద్దిపేట శ్రీ ఉమా పార్థివ కోటిలింగాల దేవాలయంలో స్వామి వారిని బుధవారం ఉదయం హరీశ్‌రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. స్వామి వారి దయతో కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రాంతంలో కాళేశ్వరం జలాలు పరవళ్లు తొక్కుతున్నాయని అన్నారు. ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ఉపవాసాలు, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి అని కేటీఆర్ అన్నారు. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీకి వెళ్లినా తెలంగాణకు ఒరిగేదేమీ లేదు : కేటీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**

సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీ టూర్‌కు వెళ్లిన తెలంగాణకు ఒరిగేదేమీ లేదని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. 36 సార్లు ఢిల్లీకి పోయినా మూడు రూపాయలు తెచ్చింది లేదని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 8 మంది కార్మికులు చిక్కుకుంటే.. ఎన్నికల ప్రచారంలో మునిగి తేలావని మండిపడ్డారు. మూడు నెలలుగా జీతాల్లేక అల్లాడుతున్నామని కార్మికులు వాపోతుంటే ఎన్నికల ప్రచారం ముగించుకుని నిమ్మలంగా మళ్లీ హస్తిన బాటపట్టావని అన్నారు. సొరంగంలో సహాయక చర్యలు ఒక్కడుగు ముందుకు.. వందడుగులు వెనక్కి అన్నట్లుగా ఉందని కేటీఆర్ విమర్శించారు. అక్కడ ఆక్సిజన్ లేదు.. కన్వేయర్ బెల్టు తెగిపోయిందని తెలిపారు. 96 గంటలు దాటినా ఒక్కడుగూ ముందుకు పడటం లేదని తెలిపారు. కాళేశ్వరం పర్రెల మీద శ్రీశైలం అగ్నిప్రమాదం మీద కారు కూతలు కూసి, విషపు రాతలు రాసిన మేధావుల నోళ్లు ఎస్ఎల్‌బీసీ విషయంలో మాత్రం నోరెత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హస్తిన యాత్రలు మాని.. ఆ కార్మికుల గోడు వినాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. ఆ సొరంగంలో చిక్కుకున్న కార్మికుల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు. అక్కడ చిక్కుకున్నవి సాధారణ ప్రాణాలు కాదు .. ఈ జాతి సంపద అని స్పష్టం చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com